# జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, | సంపుటి -08 | సంచిక -48 గురువారం -18-11-2023 | పేజీలు -4. | వెల రూ.2/-





## సంక్రాంతిబరిలో పలు సినిమాల

8లో



# ఓటు బ్రహ్మాండమైన వజ్రాయుధం



- మీరేసే ఓటుతోనే అభివృద్ధి సాధ్యం
- అభ్యర్థి గుణగణాలు ఆలోచించాలి
- కాంగ్రెస్‌ను నమ్ముకుంటే గోదాట్లో ముంచుతారు
- గతంలో ఎప్పుడు ఏమీ చేయలేదని తెలుసు
- గులాబీ జెండానే తెలంగాణకు అండ
- కామారెడ్డి జిల్లా పర్యటనలో సీఎం కేసిఆర్

కామారెడ్డి,నవంబర్15
**జనవాహిని**

రాష్ట్రం గర్వపడేలా ఎల్లారెడ్డి, కామారెడ్డిలను అభివృద్ధి చేస్తానని సీఎం కేసీఆర్ ప్రకటించారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డిలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ ఎల్లారెడ్డి అభ్యర్థి జాజుల సురేందర్‌ను ఎన్నికల్లో ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'మన దేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచిపోయింది. ప్రజాస్వామ్య పక్రియలో రావాల్సిన టువంటి పరిణితిఇంకా రాలేదు. ఏయే దేశాల్లో అయితే వచ్చిందో బ్రహ్మాండంగా దూసుకుపోతున్నయి. ఎలక్షన్లు చాలా వచ్చాయి.. పోయాయి. ఇది మామూలుగా జరిగే విషయమే. ఇంత కాకుండా రెండు విషయాలపై మీరు గట్టిగా నిర్ణయిస్తే చాలా మంచి జరిగే అవకాశం ఉంటుంది. ఎన్నికల్లో అభ్యర్థి గుణం, గణం మంచీచెడు, వ్యక్తిత్వంపై ఆలోచన చేయాల్సిందే. అంతకంటే ముఖ్యంగా పార్టీలు ముఖ్యం. ఇక్కడ ఏ ఎమ్మెల్యే గెలుస్తడో ఆ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుంది' అన్నారు. మీ దగ్గర ఉండే బ్రహ్మాండమైన ఒకే ఒక ఆయుధం. వజ్రాయుధంలాంటిది మీ ఓటు. ఆ ఓటు ఆషామాషీగా వేయడం కాకుండా గ్రామం, పెద్దలంతా కూర్చొని విచారించి రాయిందో రత్నమేందో గుర్తుపట్టి ఓటు వేసిన నాడు ప్రజలు గెలువడం ప్రారంభమవుతుంది. ప్రజలు గెలిచినప్పుడు నిజమైన ప్రజాస్వామిక పరిణితి అవుతుంది. మంచి ఫలితాలు వస్తయ్. దేశం బాగుపడుతుంది. గెలిచిన ప్రభుత్వాలు జవాబుదారీగా ఉంటయ్. నేను చెప్పిన నాలుగు మాటలను చర్చించాలి. నిజానిజాలు గుర్తించి ముందడుగు వేస్తే మంచి భవిష్యత్‌కు పునాది పడుతుంది' అని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ

- మిగతా 2లో పేజిలో







2లో

## పార్టీల నడవడికను

# చూసి ఓటు వేయాలి

ప్రజల చేతిలో ఉన్న విలువైన ఆయుధం ఓటు
తెలంగాణ ప్రజల కోసం పుట్టిందే బీఆర్ఎస్
సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్
రైతుబంధు ఉండాలంటే మళ్లీ బీఆర్ఎస్ గెలవాలి
మెదక్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

# మోటార్ వైరే మంట పెట్టింది!

- బజార్‌ఘాట్ అగ్నిప్రమాదంపై స్పష్టత
- ఉదయం 8.45 గంటలకు షార్ట్ సర్క్యూట్
- ఆర్పడానికి ప్రయత్నించిన వాచ్‌మెన్ దంపతులు
- రసాయనాలు ఉండటంతో మంటలు





2లో

## కేసీఆర్ పోలీసులతో

# అభ్యర్థులను బెదిరిస్తున్నారు

- నామినేషన్లు ఉపసంహరించుకునేలా చేస్తున్నారు
- తెలంగాణకు బానిస బతుకులు, దోపిడి పాలన మిగిలింది
- రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబపాలనపై అసహ్యం ఏర్పడింది
- నిరంకుశపాలనను ప్రజలు అంతమొందించాలనుకుంటున్నారు
- బిజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

# 60 ఏండ్లు దేశంలో, రాష్ట్రంలో అధికారంలో ఉండి ఏమి చేయలేదు

- అమ్మకు అన్నం పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తడా..?
- 11 సార్లు అధికారంలో ఉండి ఏం చేయని కాంగ్రెసోడు ఇప్పుడు చేస్త అంటే ఎట్ల నమ్ముతరు..?'
- కథలాపూర్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో మంత్రి కేటీఆర్




వేములవాడ,నవంబర్15**జనవాహిని**

కాంగ్రెస్ పార్టీ 60 ఏండ్లు దేశంలో, రాష్ట్రంలో అధికారంలో ఉండి ఏమీ చేయలేదని.. ఇప్పుడు గెలిపిస్తే అది చేస్తం, ఇది చేస్తం అని పార్టీ నేతలు కోతలు కోస్తున్నరని మంత్రి కేటీఆర్ విమర్శించారు. వేములవాడ నియోజకవర్గంలోని కథలాపూర్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. కాంగ్రెస్ మాటలు నమ్మవద్దని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అభివృద్ధి లేదని, అమ్మకు అన్నం పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తడా..? అని మంత్రి ప్రశ్నించారు. '2014కు ముందు తెలంగాణల కరెంటు గోస ఎట్లుండె. ఎవరన్న చచ్చిపోతే స్నానాల కోసం ఒక్క అరగంట కరెంటు ఇయ్యమని బతిమాలేటోళ్లు. రాత్రిపూట కరెంటు వచ్చేది. పొలాలకు నీళ్లు పెడుతందుకు రైతులు అర్ధరాత్రి బావుల కాడికివొాయి పాములు కరిచి, తేళ్లు కరిచి చచ్చిపోయిండ్రు. దినమంత పనిచేసి కాసేపు పండుకుందామంటే కరెంటు లేక ఇంట్లె పంక తిరగకపోయేది. కరెంటు లేక ఇంత అస్తవ్యస్తమైన జీవితం ఉండేది. ఇప్పుడు ఆ అవస్తలు అన్నీ తీరిపోయినయ్.

- మిగతా 2లో పేజిలో

# రణరంగం అల్-షిఫా

- గాజా ఆసుపత్రిలోకి ప్రవేశించిన ఇజ్రాయెల్ సైన్యం
- అణువణువూ సోదాలు
- నిర్బంధంలోకి అనుమానితులు



వివరాలు 2లో

# ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాల కల్పన

- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే భర్తీ చేస్తాం
- శాసనసభ సమరంలో కాంగ్రెస్?కు పట్టం కట్టాలి
- కమీషన్లకు కక్కుర్తిపడి కేసీఆర్ కుటుంబం భారీ అవినీతి
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

నిర్మల్,నవంబర్15 **జనవాహిని**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నెల రోజుల వ్యవధిలోనే నిర్మల్ పట్టణ బృహత్ ప్రణాళిక(మాస్టర్ ప్లాన్)ను రద్దు చేయనున్నట్లు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అధికారమే లక్ష్యంగా రాష్ట్రంలో పాగా వేసేందుకు హస్తం పార్టీ ప్రణాళికలు రచిస్తూ ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగానే నిర్మల్ జిల్లాలో కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన బహిరంగ సభకు హాజరైన రేవంత్.. అధికార బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు గుప్పిస్తూ.. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. రాష్ట్ర శాసనసభ సమరంలో



- మిగతా 2లో పేజిలో

# ఓటు బ్రహ్మాండమైన వజ్రాయుధం



(మొదటి పేజి (తరువాయి)

పుట్టిందే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం. ప్రజలకు అన్నిరకాల మేలు జరగడం కోసం. గులాబీ జెండా పుట్టిందే మీ కనుసన్నల్లోనే. గులాబీ జెండా పుట్టిన నాడు నా తమ్ముడు విఠల్‌రెడ్డి బ్రహ్మాండమైన పద్యం రాసిండు. ఆ పాట తెలంగాణ అంతా మార్మోగింది. పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నది. పార్టీల గురించి ఆలోచించాలన్నప్పుడు ఆ పార్టీల వైఖరి ఏంది ? ప్రజల గురించి ఏం ఆలోచిస్తరు ? రైతాంగం గురించి విధానం ఏముంది ? మైనారిటీల గురించి ఏం ఆలోచిస్తరు ? సమాజాన్ని ఐకమత్యంగా ఎలా తీసుకుపోతురు? అనే విషయాలపై దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకుంటే.. న్యాయం జరుగుతుంది. బీఆర్ఎస్ చరిత్ర మీ కండ్ల ముందే ఉన్నది. తెలంగాణ వచ్చిన నాడు మంచినీరు లేదు. సాగునీరు లేదు. కరెంటు లేదు. చాలా భయంకరమైన పరిస్థితి. చేనేత కార్మికుల ఆత్మహత్యలు, రైతుల ఆకలిచావులు. బతుకలేక వలసపోయే పరిస్థితి ఉండేది' అన్నారు. బీఆర్‌రెడ్డి అనే ఆర్థికవేత్త బిహార్‌లో ఆయనను రప్పించుకొని.. అందరినీ కలుపుకొని మూడునాలుగు నెలలు కష్టపడ్డాం. మొదట సంక్షేమ రంగానికి ప్రాధాన్యం ఇచ్చాం. పేదలను ఆదుకోవాలని నిర్ణయం తీసుకున్నాం. తెలంగాణ గ్రామాలు పచ్చగా ఉండాలి.. కళకళలాడాలి.. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందనే ఉద్దేశంతో పటిష్టమైన వ్యవసాయ స్థిరీకరణ కోసం ప్రణాళిక తయారు చేసుకున్నాం. మిషన్ కాకతీయ తీసుకువచ్చాం. సదాశివ్‌నగర్ చెరువులో నేను కూడా తట్టమోసిన. ఐటీరంగం, పారిశ్రామికరంగం ముందుకు తీసుకెళ్లాలని దానికి ప్రణాళికలు రూపొందించాం. రాష్ట్ర తలసరి ఆదాయంలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దాం. పంటలు పెరిగాయ్, పారిశ్రమలు పెరిగాయి. పెట్టుబడులు వస్తున్నయ్. ఐటీరంగం విస్తరించింది. ఐటీ ఉత్పత్తులు భారీగా పెరిగాయి. రాష్ట్రం వచ్చిన తర్వాత అన్ని ఒక్కొక్కటి చేసుకుంటూ వచ్చాం' అన్నారు. రాష్ట్రం వచ్చిన ఏడాదిన్నర లోపే 24గంటల కరెంటును అన్నిరంగాలకు ఇస్తున్నాం. దాని తర్వాత మంచినీళ్ల బాధను పోగొట్టుకున్నాం. అంతకుముందు ఎండకాలం వచ్చిందంటే సర్పంచులకు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లకు బిందెల ప్రదర్శన కనిపించేది. మారుమూల తండా, గూడేల్లోని ఇంటింకి నల్లా పెట్టి నీరిస్తున్నాం. ఆ తర్వాత సాగునీటి కోసం ప్రయత్నం చేశాం. ఆ ప్రయత్నంలో కామారెడ్డి, ఎల్లారెడ్డి వెనుబడి ఉన్నది. అందుకే నేను కామారెడ్డికి వచ్చిన. కామారెడ్డిలో పోటీ చేస్తున్నంటే ఎల్లారెడ్డి వేరే కాదు. రెండింటికి కలిపి ఎమ్మెల్యేగా ఉన్నట్టే లెక్క. సురేందర్ నాకు తమ్ముడు లాంటోడు. కుటుంబ సభ్యుడిలాంటోడు. నాకు దగ్గరి వ్యక్తి. మొదటి నుంచి తెలంగాణ ఉద్యమంలో కష్టపడి చేసిన వ్యక్తి. ఎల్లారెడ్డిలో సురేందర్ ఎమ్మెల్యేగా ఉన్నా నేనే పని చేస్తా. ఇక్కడ అద్భుతమైన ఆవిష్కరణ జరుగుతుంది. బ్రహ్మాండమైన అభివృద్ధి చూడబోతున్నరు. ఇన్‌ఫ్రాస్టక్చర్, రోడ్లు ప్రతి విషయంలో తెలంగాణలోనే నెంబర్ వన్‌గా అయ్యింది ఎల్లారెడ్డి, మా కామారెడ్డి అని గర్వపడేలా చేస్తా'నన్నారు. ఉన్న తెలంగాణను ఊడగొట్టిందే కాంగ్రెస్.. ఆ పార్టీ అనాలోచిత నిర్ణయం వల్లే 58 ఏండ్లు గోస పడ్డామని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఉద్యమ సమయంలో ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా రాజీనామా చేయలేదు. ఉద్యమంలో మనతో కలిసి రాలేదు. అసెంబ్లీలో రూపాయి కూడా ఇవ్వను అని కిరణ్ కుమార్ రెడ్డి అంటే రోషంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాజీనామా చేశారు. కానీ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఒక్కడు కూడా రాజీనామా చేయలేదు. వారు నోరు మూసుకున్నారు కాబట్టే 58 ఏండ్లు తెలంగాణ నాశనం కావాల్సి వచ్చింది. మళ్లీ ఇవాళ పెద్ద ప్రమాదం పొంచి ఉంది. అందుకే ఆషామాషీగా ఓటు వేయొద్దు అని కేసీఆర్ అన్నారు. ధరణి, రైతుబంధు ఎత్తేస్తాం.. 24 గంటల కరెంట్‌కు బదులు 3 గంటల కరెంట్ ఇస్తామని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ఈ మూడు ఎత్తేస్తే రైతాంగం తీవ్రంగా నష్టపోతారు. ఈ మూడింటింతో రైతుల ముఖం తెల్లవడుతుంది. గ్రామాలకు వాపస్ వచ్చి వ్యవసాయం చేస్తున్నారు. హైదరాబాద్ నుంచి కూడా గ్రామాలకు వస్తున్నారు. అంతకు ముందు 20 ఎకరాలు భూమి ఉన్నోడికి పిల్లను ఇవ్వలేదు. చప్రాసీ నౌకరి ఉన్నోడికి పిల్లను ఇచ్చారు. ఇవాళ అడుగుతున్నారు.. భూమి ఉంటే పిల్లను ఇస్తున్నారు. ఇప్పుడు అలా భూమి విలువ పెరిగింది. ఎక్కడికి పోయినా ఆదిలాబాద్ బోర్డర్‌లో కూడా ఎకరా భూమి ధర 25 లక్షలు ఉంది. ఐదు ఎకరాలు ఉన్న రైతు కోటీశ్వరుడు అయిపోతుండు. ఎల్లారెడ్డిలో మూడు ఎకరాలు ఉంటే కోటీశ్వరుడు అయితుండు అని సురేందర్ చెబుతున్నాడు. వ్యవసాయ స్థిరీకరణ జరిగి రైతులు కుదుటపడ్డారు. ఒక ఐదు, పదేండ్లు ఇవన్నీ అమలవుతే బాధ లేకుండా పోతది. మొండిపట్టుగా ఇవన్నీ చేశాను. రైతుల బాధలు నాకు తెలుసు అని కేసీఆర్ అన్నారు. 4 గంటల కరెంట్ బంద్ చేస్తాం.. 3 గంటల కరెంట్ ఇస్తాం. కాబట్టి 10 హెచ్‌పీ మోటార్లు పెట్టుకోవాలని రేవంత్ రెడ్డి అంటుండు. రైతుల వద్ద 10 హెచ్‌పీ మోటార్ ఉంటదా..? 3 హెచ్‌పీ, లేదంటే 5 హెచ్‌పీ పెట్టుకుంటాం. నీళ్లు బాగా ఉంటే 5 హెచ్‌పీ పెట్టుకుంటాం. ఒకటి కాదు రెండు కాదు 30 లక్షల పంపు సెట్లు ఉన్నాయి తెలంగాణలో. 30 లక్షల 10 హెచ్‌పీ మోటార్లు కొనాలంటే ఎవడు కొనివ్వాలి. అందుకు రూ. 30 వేల కోట్లు కావాలి. అంత డబ్బు ఎవడు ఇవ్వాలి నాకు అర్థం కాదు అని కేసీఆర్ మండిపడ్డారు. ధరణి, రైతుబంధును బంగాళాఖాతంలో వేస్తామని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. మరి ఎవర్ని బంగాళాఖాతంలో వెయాలో ప్రజలు నిర్ణయించాలి. తెలంగాణ ప్రజలు క్షేమంగా ఉండాలంటే పార్టీల నడవడిక, చరిత్ర గురించి ఆలోచించి ఓటేయాలి. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రైతాంగం నష్టపోతారు. కాబట్టి రైతులు నిర్ణయం తీసుకోవాలి. అనాలోచితంగా ఓటు వేయొద్దు. ఈ విషయాలపై చర్చ చేయండి. ఎల్లారెడ్డి, కామారెడ్డికి రెండేండ్లలో బ్రహ్మాండంగా ఒక ఎకరం కూడా మిగలకుండా పారించే బాధ్యత నాది అని కేసీఆర్ స్పష్టం చేశారు.

## 60 ఏండ్లు దేశంలో, రాష్ట్రంలో అధికారంలో ఉండి ఏమి చేయలేదు

(మొదటి పేజి (తరువాయి)



కాంగ్రెసోడు 60 ఏండ్లు చేయని పని, మేం ఆరున్నర ఏండ్లళ్ల చేసినం. దయచేసి మీరంతా బాగా ఆలోచించండి. ఆలోచింది ఓటేయండి' అని మంత్రి ఓటర్లను కోరారు. 'ఎండకాలం వస్తే ఊర్లళ్ల తాగునీళ్లకు అవస్తలు ఉండె. ప్రజాప్రతినిధులు ఊర్లళ్లకు పోతందుకు బయపడేటోళ్లు. ఊర్లెకు పోతే మహిళలు బిందెలు పట్టుకుని ఏడ అడ్డం తిరుగుతరో అని గుబులు పడేటోళ్లు. ఇప్పుడా పరిస్థితి ఉందా..? కేసీఆర్ సీఎం అయినంక ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నయ్. ఇవన్నీ మీరు ఆలోచన చేయాలె. ఇంత అభివృద్ధి చేసినా కాంగ్రెసోడు, బీజేపోడు తప్పుడు కూతలు కూస్తుండ్రు. వాళ్ల మాటలు నమ్మి మోసపోకండి. బీఆర్ఎస్ రెండు సార్లు అధికారంలో ఉందిగా.. ఈసారి కాంగ్రెస్‌కు ఇద్దాం అని ఆడొగడు, ఈడొగడు అంటున్నరట. నిన్న అన్నం తిన్నమని, ఇయ్యాల తినమా..? మంచి చేసెటోళ్లను మళ్లమళ్ల గెలిపిస్తే తప్పేంది..? అయినా గతంలో 11 సార్లు అధికారంల ఉండి ఏం చేయని కాంగ్రెసోడు ఇప్పుడు చేస్త అంటే ఎట్ల నమ్ముతరు..?' అని మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. 'కాంగ్రెసోళ్లు ఏం చెప్తున్నరు..? మూడు గంటల కరెంటు చాలు రైతులకు అని కుళ్లా మాట్లాడుతున్నరు. ఏకంగా పీసీసీ అధ్యక్షుడే ఈ మాట అంటున్నడు. 10 హెచ్‌పీ మోటార్లు పెడితే పొలాలు అయ్యే పారుతయ్ అని చెప్తున్నడు. ఇట్లాంటి కాంగ్రెసోళ్లను మళ్లా గెలిపిస్తరా..? మళ్లా ఎనకటి రోజులు తెచ్చుకుంటరా..? 60 ఏండ్లు అధికారంల ఉండి ఏం జేయని సన్నాసోడు ఇప్పుడు చేస్తడా..? చేస్త అంటే నమ్ముదామా..? అమ్మకు అన్నం పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తడా..?' అని మంత్రి ఓటర్లను ఆలోచింపజేశారు.

## పార్టీల నడవడికను చూసి ఓటు వేయాలి

మెదక్,నవంబర్15 కాంగ్రెస్ పెద్దలు అధికారంలోకొస్తే ధరణి తీసి బంగాళాఖాతంలో వేస్తామంటున్నారని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోపించారు. రైతుబంధు వేస్తే డైరెక్ట్?గా రైతుల ఖాతాల్లోనే పడుతున్నాయని పేర్కొన్నారు. ధరణిని బంగాళాఖాతంలో వేస్తే రైతులకు డబ్బులు ఎలా వస్తాయన్నారు. కాంగ్రెస్ మన ఓటుతో మన కళ్లల్లోనే పొడిపించాలని చూస్తోందని ధ్వజమెత్తారు. పార్టీల నడవడికను చూసి ఓటు వేయాలని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ప్రజల చేతిలో ఉన్న విలువైన ఆయుధం ఓటు అని పేర్కొన్నారు. మెదక్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న సీఎం కేసీఆర్ ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తలరాతను మార్చే ఓటును జాగ్రత్తగా ఆలోచించి వేయాలని సూచించారు. తెలంగాణ ప్రజల కోసం పుట్టిందే బీఆర్ఎస్ పార్టీ అని స్పష్టం చేశారు.

తెలంగాణ ఏర్పడేనాటికి రాష్ట్రంలో కరెంట్, సాగునీరు, తాగునీరు లేదని ఆరోపించారు. సంక్షేమంలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా ఉందని తెలిపారు. సాగుకు 24 గంటల కరెంట్ ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదని కేసీఆర్ వివరించారు. ప్రజల డబ్బును రైతుబంధు రూపంలో వృథా చేస్తున్నానని కాంగ్రెస్ నేతలు అంటున్నారని మండిపడ్డారు. రైతుబంధు ఉండాలంటే మళ్లీ బీఆర్ఎస్ గెలవాలని స్పష్టం చేశారు. రైతులకు 24 గంటల కరెంట్ అవసరం లేదని రేవంత్‌రెడ్డి అన్నారని ధ్వజమెత్తారు.

రైతులకు 3 గంటల కరెంట్ చాలని రేవంత్‌రెడ్డి అంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ వస్తే.. ధరణి తీసేస్తామని చెప్తున్నారని ఆరోపించారు. ధరణి ఉండటం వల్లే రైతుబంధు డబ్బులు వస్తున్నాయని పేర్కొన్నారు. ధరణి ఉండటం వల్లే రైతుబీమా, ధాన్యం డబ్బులు వస్తున్నాయన్నారు. రైతుబంధు పెట్టుబడి కింద ఇస్తున్నామని, రైతుల పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని సీఎం కేసీఆర్ హామీనిచ్చారు. కాంగ్రెస్ రైతుబంధు దుబారా అంటుంది నిజమా..? అని ప్రజలను సీఎం అడిగారు. రైతుబంధు ఉండాలి అంటే పద్మ దేవేందర్ రెడ్డి గెలవాలని కోరారు. పద్మాని గెలిపిస్తే రైతుబంధు 16,000 అవుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పెద్దలు అధికారంలోకొస్తే ధరణి తీసి బంగాళాఖాతంలో వేస్తామంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు వేస్తే డైరెక్ట్?గా రైతుల ఖాతాల్లోనే పడుతున్నాయన్నారు.ధరణిని బంగాళాఖాతంలో వేస్తే రైతులకు డబ్బులు ఎలా వస్తాయని ప్రశ్నించారు.

కాంగ్రెస్ మన ఓటుతోనే మన కళ్లల్లోనే పొడిపించాలని చూస్తోందని సీఎం కేసీఆర్ ఫైర్ అయ్యారు. డీకే శివకుమార్ తన మీదే సవాల్ విసురుతున్నారని ధ్వజమెత్తారు. 24 గంటలు కరెంటు ఇచ్చే చోట 5 గంటల కరెంటు ఇస్తున్నామంటున్నారని మండిపడ్డారు. ఓటు సులభంగా వెయ్యొద్దని.. పద్మా దేవేందర్ రెడ్డి తన బిడ్డ అనేది ఒట్టిగా చెప్పలేదని.. ఆర్డీవో కార్యాలయం తీసుకొచ్చిందని గుర్తుచేశారు. మంజీరా నదినీ ఎండబెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు.

మల్లన్న సాగర్ ఉందని సంపూర్ణంగా నీటిని అందించే బాధ్యత తమదన్నారు. మెదక్ నర్సాపూర్ కాలువలకు నీటిని తీసుకొస్తామని సీఎం కేసీఆర్ హామీనిచ్చారు. తలసరి ఆదాయంలో భారతదేశంలో నంబర్ వన్ తెలంగాణ అని స్పష్టం చేశారు. మార్చ్ తర్వాత మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. సంపద పెంచుకుంటూ అభివృద్ధిని ముందుకు తీసుకుపోదామని పిలుపునిచ్చారు. పద్మ దేవేందర్ రెడ్డి ముందు కాంగ్రెస్ దిష్టిబొమ్మను తీసుకువచ్చి పెడితే గెలుస్తదా అని కేసీఆర్ హెచ్చరించారు.

# ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాల కల్పన

(మొదటి పేజి (తరువాయి)

కాంగ్రెస్?కు పట్టం కట్టాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రజలను కోరారు. నిర్మల్ జిల్లాలో కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఆయన హాజరై ప్రసంగించారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే జిల్లాలోని మాస్టర్ ప్లాన్ (పట్టణ బృహత్ ప్రణాళిక) రద్దు చేసే బాధ్యత ఇందిరమ్మ రాజ్యం, కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని రేవంత్ హామీ ఇచ్చారు. : సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కమీషన్లకు కక్కుర్తిపడి ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఆదిలాబాద్ జిల్లాలో సాగునీరు ఇచ్చేందుకు ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టును కాంగ్రెస్ చేపట్టిందన్నారు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మిస్తే.. ఆదిలాబాద్‌కు సాగునీరు వచ్చేదని పేర్కొన్నారు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మిస్తే.. తక్కువ ఖర్చుతో ప్రాజెక్టు పూర్తయ్యేది కానీ తక్కువ ఖర్చుతో ప్రాజెక్టు కడితే కమీషన్లు రావని కేసీఆర్ భావించారని దుయ్యబట్టారు. రీడిజైన్ పేరుతో ప్రాజెక్టు ఖర్చు రూ.లక్షన్నర కోట్లకు పెంచి భారీగా అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో 25 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు వచ్చాయన్న రేవంత్.. పేదలకు రెండు పడక గదుల ఇళ్లు కట్టించి ఇస్తానని అందమైన కలలు చూపించారని బీఆర్ఎస్?పై విరుచుకుపడ్డారు. ఈ పదేళ్లలో ఎంతమందికి రెండు పడక గదుల ఇళ్లు ఇచ్చారో కేసీఆర్ చెప్పాలని ప్రశ్నించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన గ్రామాల్లోనే కాంగ్రెస్ ఓట్లు అడుగుతుందని తెలుపుతూ.. రెండు పడక గదుల ఇళ్లు ఇచ్చిన గ్రామాల్లోనే కేసీఆర్ ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. ఇవాళ తెలంగాణ మొత్తం ప్రమాదంలో పడింది. ప్రజాస్వామ్యం బతికే పరిస్థితి లేదు. కొందరు దొరల చేతిలో ఆధిపత్యం నడుస్తోంది. ప్రాజెక్టుల రీడిజైనింగ్ పేరు మీద తుమ్మిడిహట్టి వద్ద నిర్మించాల్సిన చేవెళ్ల ప్రాజెక్టును.. పేరు మార్చి కాళేశ్వరంగా మేడిగడ్డకు తరలించారు. రూ.38500 కోట్లతో కట్టాల్సిన ప్రాజెక్టును రూ.లక్షా యాభై వేల కోట్ల అంచనాకు పెంచి.. మొత్తం ధనాన్ని దోపిడీ చేశారు. మేడిగడ్డలో కట్టిన బ్యారేజ్ కుంగింది. అన్నారం పగిలిపోయిందని అన్నారు.

సొంత జిల్లాలోనే ఇళ్లు నిర్మించని ఇంద్రకరణ్ రెడ్డి.. రాష్ట్రంలో ఇచ్చారంటే నమ్ముతారా అంటూ రేవంత్ రెడ్డి అన్నారు. నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం చేసిన పార్టీ.. బీఆర్ఎస్ అని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత తమ ప్రభుత్వానిదని రేవంత్ హామీ ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని సాగనంపితేనే పేదలకు మళ్లీ మేలు జరుగుతుందని అన్నారు. దొరల పాలనకు, ప్రజల తెలంగాణకు మధ్య పోరాటం జరుగుతోందని రేవంత్ స్పష్టం చేశారు.

## మోటార్ వైరే మంట పెట్టింది!

హైదరాబాద్: వాటర్ మోటార్ వైరులో ఏర్పడిన షాట్‌సర్క్యూట్ కారణంగానే బజార్‌ఘాట్‌లోని బాలాజీ రెసిడెన్సీలో అగ్నిప్రమాదం చోటు చేసుకున్నట్లు అధికారులు ప్రా థమికంగా నిర్థారించారు.ఉదంతం చోటు చేసుకున్న భవ నం గ్రౌండ్ ఫ్లోర్‌లోని సీసీ కెమెరాల్లో రికార్డు అయిన ఫీడ్‌ను విశ్లేషించిన నేపథ్యంలో ఈ అంచనాకు వచ్చారు. సోమ వారం జరిగిన ఈ దుర్ఘటనలో తొమ్మిది మంది మృతిచెందిన విషయం విదితమే. ప్రమాదానికి షార్ట్‌సర్క్యూటే కారణమని మొదట్లోనే భావించినా... ఎప్పుడు? ఎక్కడ నుంచి జరిగిందనేది తాజాగా క్లూస్ టీమ్ అధికారులు గుర్తించారు.

### కేసింగ్ దెబ్బతిని వైర్లు బయటకు...

ఈ అపార్ట్‌మెంట్‌ను జీం4 విధానంలో నిర్మించారు. మధ్యలో లిఫ్ట్, మెట్లు ఉండగా... వీటికి కుడి వైపున నాలుగు, ఎడమ వైపున నాలుగు చొప్పున ఫ్లాట్స్ ఉన్నాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో వాచ్‌మెన్ గదితో పాటు యజమాని రమేష్ జైశ్వాల్‌కు సంబంధించిన అక్రమ గోదాములు ఉన్నాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో కుడి వైపు వాచ్‌మెన్ రూమ్ పక్కన పాలిమర్ షీట్లు నిల్వ ఉంచగా.. ఎడమ వైపు రసాయనాల డబ్బాలు ఉంచారు.దీనికి సమీపంలోనే కొన్ని కార్టన్ బాక్సుల్నీ నిల్వ చేశారు. వీటి వెనుక ఉన్న గోడకు స్టార్టర్ నుంచి మీటర్ వరకు వెళ్ళిన వైరు కేసింగ్‌తో ఉంది. కార్టన్ బాక్సుల్ని పదేపదే కదిపిన కారణంగా కేసింగ్ దెబ్బతినడంతో వైర్లు బయటకు వచ్చి ఉంటాయని, ఇవి రాపిడికి గురికావడంతో పైన ఉండే పొర దెబ్బతిని లోహపు వైరు బయటకు వచ్చి ఉంటుందని క్లూస్ టీమ్ అధికారులు అంచనా వేస్తున్నారు.

### మోటార్ ఆన్ చేసిన కొన్ని నిమిషాలకే...

అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ భార్య సోమవారం ఉదయం 8.15 గంటలకు మోటార్ ఆన్ చేశారు. దాదాపు అర్ధగంట తర్వాత 8.45 నిమిషాల ప్రాంతంలో సీసీ కెమెరాలు పని చేయడం మానేశాయి. దీన్ని బట్టి అప్పుడే షార్ట్ సర్క్యూట్ అయి ఉంటుందని అంచనా వేస్తున్నారు. వాచ్‌మెన్ దంపతులను ప్రశ్నించిన పోలీసులు మరికొన్ని వివరాలు సేకరించారు. షార్ట్‌సర్క్యూట్ ప్రభావంతో వచ్చిన నిప్పురవ్వల కారణంగా కార్టన్ బాక్సులకు నిప్పు అంటుకుంది.

గమనించిన వాచ్‌మెన్ దంపతులు నీళ్లతో ఆర్పే ప్రయత్నం చేశారు. ఈ లోపే ఆ బాక్సుల్లో ఉన్న మెటీరియల్ అంటుకుని మంటలు విస్తరించడం మొదలయ్యాయి. వాచ్‌మెన్ కాలికి గాయం కావడంతో వేగంగా స్పందించలేకపోయాడు. దాంతో మంటలు రసాయనాలకు అంటుకోవడంతో ఊహించని నష్టం జరిగిపోయింది. ఉస్మానియా ఆస్పత్రిలోని బర్న్స్ వార్డులో చికిత్స పొందుతున్న మరో బాధితుడు తల్హా (17) పరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు.

# కేసీఆర్ పోలీసులతో అభ్యర్థులను బెదిరిస్తున్నారు

హైదరాబాద్,నవంబర్15 గడిచిన పదేళ్లలో తెలంగాణకు బానిస బతుకులు, దోపిడి పాలన మాత్రమే మిగిలిందని.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబపాలనపై అసహ్యం ఏర్పడిందని.. ఈ నిరంకుశపాలనను ప్రజలు అంతమొందించాలని నిర్ణయించుకున్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరోపించారు. పలుచోట్ల అభ్యర్థులను పోలీసులతో బెదిరించి నామినేషన్లు ఉపసంహరించుకునేలా చేస్తున్నారని దుయ్యబట్టారు. గజ్వేల్‌లో కేసీఆర్‌పై 114 మంది ధరణి బాధితులు నామినేషన్లు వేశారని, కామారెడ్డిలో 58 మంది ధరణి బాధితులు నామినేషన్లు వేశారని పేర్కొన్నారు. బీజేపీ తరఫున 39 మంది బీసీ అభ్యర్థులు బరిలో ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ 22 మంది బీసీలకు మాత్రమే టికెట్లు ఇచ్చిందని, బీఆర్ఎస్ 23 మంది బీసీలకు మాత్రమే టికెట్ ఇచ్చిందని పేర్కొన్నారు. బీజేపీ మాత్రమే బీసీల గురించి ఆలోచిస్తోందన్నారు. రెండు జనరల్ స్థానాల్లో ఇద్దరు ఎస్సీలకు టికెట్లు ఇచ్చామన్నారు. గజ్వేల్‌లో ఈటల పోటీ చేస్తారని అనగానే కేసీఆర్ భయపడ్డారని ఎద్దేవా చేశారు. గజ్వేల్‌లో ఓడిపోతాననే భయంతో.. కేసీఆర్ కామారెడ్డి నుంచి కూడా పోటీ చేస్తున్నారని దుయ్యబట్టారు. గజ్వేల్, కామారెడ్డి రెండు స్థానాల్లో కేసీఆర్ ఓడిపోతారని ధ్వజమెత్తారు. కేసీఆర్ ఓడిపోకూడదని.. రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డిని రంగంలోకి దింపారని ఆరోపించారు. తండ్రి, కొడుకులు.. కేసీఆర్, కేటీఆర్ ఇద్దరు ఈ ఎన్నికల్లో ఓడిపోతారని జోస్యం చెప్పారు. తెలంగాణ తెచ్చుకుంది.. కేసీఆర్ కుటుంబం దోపిడీ చేసేందుకు కాదన్నారు. కేసీఆర్ కూడా ప్రధానిగా అదృష్టాన్ని పరీక్షించుకోవాలని అనుకుంటున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రచార ప్రసంగాలలో పస లేదని.. బలవంతంగా ప్రజలను సభలకు తీసుకెళుతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రం బీసీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం వస్తుందని కేసీఆర్ చెబుతున్నారని.

. నరేంద్ర మోదీ పాలనకు భవిష్యత్తు లేదని అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అరు నెలలకో ఒక ముఖ్యమంత్రి అవుతారని.. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం వస్తే మూడు నెలలకు ఒక ప్రధాని మారుతారని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికలు తెలంగాణ భవిష్యత్తుకు సంబంధించినవని.. రాష్ట్ర ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. రాష్ట్రంలో బీజేపీ, జనసేన కలిపి బీసీలకు 39సీట్లు కేటాయించామన్నారు. 17 తేదీన సాయంత్రం అమిత్ షా రాష్ట్రానికి వస్తారన్నారు. 18న గద్వాల్, నల్గొండ, వరంగల్, రంగారెడ్డి జిల్లాల్లో నిర్వహించే సభల్లో పాల్గొంటారని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే నష్టమే తప్ప.. లాభం లేదు. రాష్ట్రంలో వ్యవస్థీకృతమైన మార్పు బీజేపీతోనే సాధ్యం. రాష్ట్రంలో గత పది రోజులుగా బీజేపీకి అనుకూల వాతావరణం నెలకొంది. బీసీ ముఖ్యమంత్రి, ఎస్సీ వర్గీకరణ హామీలతో ప్రజల మద్దతు లభిస్తోంది. బీఆర్ఎస్‌కు ప్రధానమైన పోటీ బీజేపేనని అన్నారు.

## రణరంగం అల్–షిఫా

ఖాన్ యూనిస్: గాజాలో నెల రోజులకుపైగా హమాస్ మిలిటెంట్లపై ఇజ్రాయెల్ సైన్యం సాగిస్తున్న యుద్ధం కీలక దశకు చేరుకుందిగాజాలో అతిపెద్దదైన అల్–షిఫా ఆసుపత్రిలోకి బుధవారం ఉదయం ఇజ్రాయెల్ సేనలు ప్రవేశించాయి. హమాస్ కమాండ్ సెంటర్ ఇక్కడే భూగర్భంలో ఉందని ఇజ్రాయెల్ ఆరోపిస్తోంది. ఆసుపత్రి కింది భాగంలో సొరంగాల్లో హమాస్ నాయకులు మాటు వేశారని చెబుతోంది. మిలిటెంట్లపై కచ్చితమైన, లక్షిత ఆపరేషన్ ప్రారంభించామని ప్రకటించింది.

అల్–షిఫా హాస్పిటల్ ఇప్పుడు రణభూమిగా మారిపోయింది. ఇజ్రాయెల్ సైనికులు ప్రతి గదినీ అణువణువూ గాలిస్తున్నారు. ప్రతి ఒక్కరినీ క్షుణ్నంగా ప్రశ్నిస్తున్నారు. అనుమానితులను అదుపులోకి తీసుకుంటున్నారు. అన్ని డిపార్టుమెంట్లలో తనిఖీలు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ యుద్ధ ట్యాంకులు, సైనిక వాహనాలు సైతం అల్–షిఫా ఆసుపత్రి ప్రాంగణంలో మోహరించాయి.

అల్–షిఫా హాస్పిటల్‌లో ఇజ్రాయెల్ సైనికులు దారుణంగా ప్రవర్తిస్తున్నారని ప్రత్యక్ష సాక్షులు, ఆసుపత్రి సిబ్బంది చెప్పారు. పురుషులను నగ్నంగా మార్చి, కళ్లకు గంతలు కట్టి నిర్బంధిస్తున్నారని తెలిపారు. తరచుగా తుపాకీ మోతలు వినిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టే పార్టీకాదని... మాటిస్తే మాటకు కట్టుబడి నిలిచే పార్టీ అని నిరూపించామని పేర్కొన్న ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి..

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 15. జనవాహిని న్యూస్.నంద్యాల పట్టణం బొగ్గులైన్ వాసులు గత 40 సంవత్సరాల కల నేడు నెరవేర్చామని, వారందరికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందని, వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టే పార్టీకాదని మాటిస్తే మాటకు కట్టుబడి నిలిచే పార్టీ అని నిరూపించామని ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం నంద్యాల పట్టణం కుందూనది సమీపంలో పేదలందరికి నవరత్నాలు పథకంలో భాగంగా అర్హులైన అందరికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇళ్లపట్టాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష చేతుల మీదుగా పేదలందరికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచిన లేఅవుట్ లపై కోర్టుకు వెళ్లడం వల్ల కొంత జాప్యం జరిగిందన్నారు. అయితే కోర్టులో కేసులను గెలిచి పేదలకు నేడు ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. టీడీపీ నాయకులు పేద ప్రజలను మభ్యపెట్టే మాటలతో ఇళ్ల వద్దకు వెళ్లి నమ్మబలికే విధంగా అసత్యపు ఆరోపణలు చేశారన్నారు. అయితే వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీ ముఖ్యమంత్రి జగనన్న మాటతప్పని మడమతిప్పని నాయకుని బాటలో తాము పేద ప్రజలకు, బొగ్గులైన్ వాసులకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేర్చామని గర్వంగా చెబుతున్నామన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కుందూ ప్రాంతంలో ఇళ్ల పట్టాలను అందజేశామన్నారు. విలువలైన స్థలాలను పేదలందరు సద్వినియోగం చేసుకోవాలని, త్వరలో హౌసింగ్ ద్వారా లోన్ ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తామన్నారు. అధికారుల సహకారంలో ఎంతో ఉందని, వారి చొరవతో ఇళ్ల స్థలాల వద్ద మౌలిక సదుపాయకల్పనకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఇళ్ల పట్టాలను జాయింట్





కలెక్టర్, ఆర్డీఓ అధికారులు చేతులమీదుగా ఇవ్వడం జరిగిందని, ఇందులో ఎటువంటి అనుమానాలకు ఆస్కారంలేదని, తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని కోరారు. బొగ్గులైన్ ప్రాంత వాసుల తరుపున ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రా రెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాసులు, ఎలక్ట్రికలల్ ఈఈ రమణారెడ్డి, కౌన్సిలర్లు, చంద్రశేఖర్, శేకి రెడ్డి అనురాధ వైసీపీ నాయకులు దేశం సుధాకర్ రెడ్డి భాస్కర్ రెడ్డి, మునయ్య ,అనిల్ అమృతరాజ్, మా భాష, అధికారులు పాల్గొన్నారు.

# ఇండ్లు కావాలంటే కాంగ్రెస్ ని గెలిపించండి

## మనోహర్ రెడ్డి



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి నవంబర్ 15బషీరాబాద్ మండల ప్రజలందరికి ఇండ్లు కావాలి అంటే కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి గెలిపించాలని తాండూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి ఓటర్లను కోరారు. బుధవారం బషీరాబాద్ మండలంలోని మైల్వార్, మైల్వార్ తాండా, కంసాన్ పల్లి బీ, ఏకమై, మంతన్ గౌడ్, ఇందర్ చెడ్, నవండి, గంగ్వార్, క్యాద్గిర, జీవన్గి తదితర గ్రామాలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూర్ లో మరోసారి కాంగ్రెస్ జెండా ఎగురుతుందని అన్నారు. నియోజకవర్గంలోని అందరికి ఇండ్లు ఇప్పిస్తానని అన్నారు. గెలిచిన వెంటనే రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ జరుగుతుందని, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం,ఆడ పిల్ల పెళ్లికి 1 లక్ష ,1 తులం బంగారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాకేష్ మహరాజ్, అజయప్రసాద్, వేంకటేష్ మహరాజ్, శ్రీనివాస్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, శంకరప్ప, రాజవర్ధన్ రెడ్డి, బీమప్ప, బిచి రెడ్డి, శ్రవణ్, సిద్దు, హన్మంతు, సత్యనారాయణ రెడ్డి,సురేష్, సుదర్శన్, రవి, బిమప్ప,రమేష్ , బసప్ప, నరేందర్, నవండి మోహన్, మంజునాథ్, నర్సిములు ఫోన్సిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోహిత్ రెడ్డి గెలవాలని జీవన్గి లో గ్రామ యువకులు ప్రత్యేక పూజలు



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి నవంబర్ 15

ఈ రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా జీవన్గిలోని సేవాలాల్ గుడి దగ్గర అలాగే బర్కల పైన రామప్ప గుడిలో యువకులు ప్రత్యేక పూజలు చేసి ప్రచారం చేయడం జరిగింది అలాగే మళ్ళీ రోహిత్ రెడ్డి కి ఓటు వేసి గెలిపిస్తే ఇంకా అభివృద్ధి జరిగుతుందని గ్రామాల అభివృద్ధి బిఆర్ఎస్ తోనే సాధ్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో పాండురంగ, ఎన్.రాములు,వై.అంజీలప్ప, ఆర్.అంజిలప్ప, టీ.గోపాల్, పి. వెంకటప్ప, పి. ప్రభాకర్, పి. భీమప్ప,%ఎ%. మధు,%ఎ%. రాజు,%స్త్ర%. నర్సింలు,పి.నరేష్,%ఎ%. అరుణ్, నర్సింలు, మోగులప్ప, పి. ఈరప్ప, టీ. రాజు, ఆర్.రవి, ఆర్. కమలాకర్,జీవన్,మహేష్, ఈరప్ప, వడ్డే నాగప్ప, హన్మంతు, శమప్ప,మారెప్ప,లక్ష్మయ్య, ఉల్గప్ప, మోసిన్, గౌస్,రవి, బలరాం తదితరులు పాల్గొన్నారు

# మా తండ్రి గారికి హుస్నాబాద్ ప్రజలకు ఎప్పటినుండో బంధాలు అనుబంధాలు కలవు

- హుస్నాబాద్ బి జె పి ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి.
- (హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు )
- హుస్నాబాద్ గడ్డ మీద కమలం పువ్వు జెండా ఎగరవేద్దం
- బొమ్మ వెంకన్న తనయుడిగా వస్తున్న ఆదరించి ఆశీర్వదించండి
- మా తండ్రి గారికి హుస్నాబాద్ ప్రజలకు ఎప్పటినుండో బంధాలు అనుబంధాలు కలవు
- బీసీ బిడ్డగా మీ బిడ్డగా వస్తున్న
- హుస్నాబాద్ బి జె పి ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి.

తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి నవంబర్ 15హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి చిగురుమామిడి మండలంలోని రేకొండ బొమ్మనపల్లి ఉల్లంపల్లి కొండాపూర్ నవాబుపేట సుందరగిరి గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా ఎంపీ బండి సంజయ్ ఆశీస్సులతో హుస్నాబాద్ ప్రజల కష్టాలను తీర్చడానికి మీ ముందుకు వస్తున్నాను తెలంగాణ రాష్ట్ర సాధనకోసం అన్ని కులాలు మతాలు అన్ని పక్కనపెట్టి స్వరాష్ట్రము సాధించుకున్నాం సాధించుకున్న తెలంగాణలో గత పది సంవత్సరాలలో అభివృద్ధి శూన్యం కానీ ముఖ్యమంత్రి శివలింగం పైన తేలు కూర్చున్నట్టు కూర్చొని కొట్టరాకుండా అడ్డంకిగా ఉన్నాడు. కేసీఆర్ ను రెండు సార్లు ఆదరించి మంచి చేస్తాడని ఓట్లు వేస్తే ఏమీ చేసిండు గత పది సంవత్సరాలుగా మోసపూరిత హామీలు ఇచ్చి మనతో ఓట్లు వేయించుకొని గద్దె నెక్కిండు మనకు ఏమి హామీలు ఇచ్చిండు అంటే ఇంటికొక ఉద్యోగం అన్నాడు దళితులకు మూడు ఎకరాలు భూమి ఇస్తానన్నాడు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానన్నాడు అల్లుడు వేస్తే ఎక్కడ ఉంటాడు ప్రతి ఇండ్లు లేని నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానన్నాడు అషపడటంలో తప్పులేదు కానీ తెలంగాణ ప్రజానీకాన్ని కేసీఆర్ మోసం చేసిండు మోస పోవడం మన వంతు అవుతుంది అని అన్నారు.రెండు సార్లు బిఆర్ఎస్ నుండి గెల్వంగనే ఇతర పార్టీల ఎమ్మెల్యేలను గ్రామ సర్పంచులను జడ్పీటీసీ లను ఎంపీటీసీలను తన పార్టీలో చేర్చుకోవడం కేసిఆర్ కు వెన్నతో పెట్టిన విద్యగా నేర్చుకున్నాడు రాష్ట్రములో ఎక్కడన్నా ఎవరన్నా బాగుపడ్డారు అంటే అది కెసిఆర్ కుటుంబమే కుటుంబం పాలిస్తున్న నియోజకవర్గాలు మాత్రమే అవి కూడా గజ్వేల్ సిద్ధిపేట సిరిసిల్ల ఇక్కడ తప్పితే రాష్ట్రంలో ఎక్కడ కూడా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అలాగే ఉంది కేసీఆర్ పాలన. మళ్ళీ మీరు కాంగ్రెస్ కు ఓటు వేసినట్లయితే కాంగ్రెస్ నుండి గెలిచిన ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మళ్ళీ అమ్ముడుపోయి బిఆర్ఎస్ లో కలవడం జరుగుతుంది మా తండ్రి గారికి చిగురుమామిడి మండలంతో అత్యంత సన్నిహితమైన ప్రేమ కలదు గత 40 సంవత్సరాలుగా సంబంధం ఉన్న మండలము మన దేశంలో నరేంద్ర మోడి కరోనా వచ్చినప్పటి నుండి ఉచితంగా రేషన్ బియ్యం



ఇస్తున్నారు ఇది కెసిఆర్ ఇస్తున్న బియ్యం కాదు కరోనా సమయంలో మోడీ గారు ఉచితంగా దేశవ్యాప్తంగా టీకాలు పంపిణీ చేశారని మనందరికీ తెలుసు. గ్రామాలలో వేస్తున్న రోడ్లు వైకుంఠ గ్రామాలు స్మశాన వాటికలు పల్లె ప్రకృతి వనాలు క్రీడా ప్రాంగణాలు సిద్దిపేట నుండి కొత్తపల్లి వరకు వేస్తున్న హైవే రోడ్లు ఆరెపల్లి నుండి ఇందుర్తికి వేస్తున్న డబల్ బిటి రోడ్డు అన్నీ కూడా మోదీ గారి కేంద్ర ప్రభుత్వం ద్వారా మనకు ఇస్తున్నటువంటి కేంద్ర పథకాలే కాబట్టి ప్రజలందరూ కూడా మోడీ గారి నాయకత్వాన్ని బలపరుస్తూ హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అను నాకు కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించగలరని హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని ఎల్లవేళలా ఎప్పుడు కూడా మీకు ఎలాంటి ఆపదలున్న వెన్నంటే ఉంటానని నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను ఈ ఎన్నికల ప్రచారంలో మండల అధ్యక్షులు దుడ్డేల లక్ష్మీనారాయణ, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు నాగిరెడ్డి విజయపాల్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి పైడిపల్లి శ్రీనివాస్, పోలోజు సంతోష్, బిజెపీ



సీనియర్ నాయకులు అచ్చ రవీందర్ ఉపాధ్యక్షులు భునార్ధి మహేందర్, కంది శంకర్ మైనార్టీ మోర్చ అధ్యక్షులు సయ్యద్ షరీఫ్, కిసాన్ మోర్చ అధ్యక్షులు గూల్ల కిష్టయ్య, ఒ బి సి మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు మంద చంద్ర య్య,మాజీ సర్పంచ్ వంగర మల్లేశం,మాజీ ఎంపీటీసీ పైడిపల్లి మల్లేశం ,అధికార ప్రతినిధి ఎరుకొండ తిరుపతి,పొన్నం శ్రీనివాస్ బూత్ అధ్యక్షులు దాసరి సాగర్ రెడ్డి, శ్రీమంతుల వెంకట స్వామి, కిరణ్ కుమార్, పిల్లి తిరుపతి, రాజు, వెంకటేశం,రెడ్డి శ్రీనివాస్ ,తులైల వెంక్కన్నకసవేనిరమేష్తదతరులు పాల్గొన్నారు..

# మళ్ళీ ఎమ్మెల్యేగా రోహిత్ రెడ్డి నే భారీ మెజార్టీతో గెలిపించండి

## - మాజీ సర్పంచ్ జయమ్మ



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి నవంబర్ 15తాండూర్ శాసన సభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డిని మళ్ళీ భారీ మెజారిటీతో తో గెలిలించాలని బషీరాబాద్ మాజీ సర్పంచ్ జయమ్మ ఓటర్లను కోరారు.బుధవారం బషీరాబాద్ మండల కేంద్రం ఇంద్రనగర్ లో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని, బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే దళిత బంధు, బిసి బంధు, షాదీ ముబారక్, రైతు బంధు ఆరోగ్య శ్రీ పథకాలు పేదలకు అందుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగేష్, నాగేష్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.....

# గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వాం సమస్యలకు పరిష్కారం... ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి..!

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 15. జనవాహిని న్యూస్.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో ఆయా గ్రామాలు, వార్డుల పరిధిలో నెలకొన్న సమస్యలకు పరిష్కార మార్గం చూపిస్తుందని ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నంద్యాల పట్టణంలోని 24వ వార్డు పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నుండి విడుదల చేసిన 20 లక్షల రూపాయలతో స్థానికంగా ఉన్న సమస్యలను గుర్తించి కల్వర్టు, రోడ్లు, పైప్ లైన్ల నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ మేరకు స్థానిక కౌన్సిలర్ షేక్ షహనాజ్ వార్డు ఇన్చార్జి రహంతుల్లా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభివృద్ధి పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం ద్వారా ప్రజలకు చేరువ కావడం, అదేవిధంగా స్థానికంగా ఉన్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి ఆ సమస్యలను పరిష్కరించేందుకు ఈ



కార్యక్రమం దోహదం చేస్తుందని అన్నారు. భవిష్యత్తులో ప్రజలకు మరింత మేలు చేసే కార్యక్రమాలను వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు.

24వ వార్డులో గతంలో నీటి సమస్య ఉండేదని, నేడు ఆ సమస్యను పరిష్కరించి ప్రజలకు త్రాగునీరు అందిస్తున్నామన్నారు. ఈ అభివృద్ధి పనులతో ప్రజలు తమ యొక్క సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్ షావలి, అద్వకేట్ శ్రీనివాసులు, కౌన్సిలర్ కలాం భాష, సోమశేఖర్
రెడ్డి, పెద్ద కబీర్,మునయ్య,కాజా వలి, మస్తాన్, కలం, మదర్, కైరాత్, శ్రీనివాస్ యాదవ్, నజీర్, నారాయణ, రసూల్, మరియు సచివాలయసిబ్బంది వాలంటరీలు పాల్గొన్నారు.




# గులాబీ పార్టీలోకి ఐలేని మల్లికార్జున్ రెడ్డి

- హుస్నాబాద్ నియోజకవర్గ వై ఎస్ ఆర్ సీపీ ఇంచార్జి, రెడ్డి సంఘం - సిద్దిపేట జిల్లా అధ్యక్షులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి

-(హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు )



సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ వై ఎస్ ఆర్ సీపీ ఇంచార్జి, రెడ్డి సంఘం సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి బీ ఆర్ ఎస్ లో చేరనున్నారు. ఈ మేరకు బుధవారం రాత్రి బీ ఆర్ ఎస్ హుస్నాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ తో భేటి అయ్యారు. మల్లికార్జున్ రెడ్డి గత మూడు దశాబ్దాలుగా క్రియాశీల రాజకీయాల్లో ఉన్నారు. వివిధ సంఘాల్లో గౌరవ అధ్యక్షులుగా ఉన్నారు. గతంలో సిపిఐ లో కీలక భూమిక పోషించారు. 2014 లో బీ ఆర్ ఎస్ పార్టీలో చేరారు. తదనంతరం శివసేన పార్టీలో, ఆ తర్వాత వైఎస్సార్ సిపిలో చేరారు. కాగా... తాజాగా మల్లికార్జున్ రెడ్డి ఎమ్మెల్యే సతీష్ కుమార్ ను కలవడం సంచలనం సృష్టించింది. అయన గురువారం బీ ఆర్ ఎస్ పార్టీలో చేరనున్నట్లు తెలుస్తోంది. అయన చేరికతో.. సమీకరణాలు మారనున్నాయి. వివిధ వృత్తి సంఘాలు, సామాజిక సంఘాలు బీ ఆర్ ఎస్ కు మద్దతు ఇవ్వనున్నాయి. పట్టణంతో పాటు మండలంలో గులాబీ జోష్ మరింత పెరగనుంది.

# నువ్వా- నేనా..!!

## వికారాబాద్ జిల్లాలో ద్వీముఖ పోటీ
## హేమా హేమీల మధ్య రణరంగమే
## గెలుపు కోసం ఎత్తుల పై ఎత్తులు







వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 15 (జనవాహిని న్యూస్): అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ వేసిన అభ్యర్థుల ఉపసంహరణ గడువు ముగిసింది దీంతో ఎన్నికల రణరంగం మొదలయ్యింది వికారాబాద్ జిల్లాలోని తాండూర్ పరిగి కొడంగల్ వికారాబాద్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ కాంగ్రెస్ బి ఎస్ పి బిజెపి పార్టీలతోపాటు చిన్నచితక పార్టీలు స్వతంత్ర అభ్యర్థులు పోటీ చేస్తున్నారు అందులో ప్రధానంగా బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మధ్య ప్రధాన పోటీ ఉంటుంది జిల్లా వ్యాప్తంగా ద్విముఖ పోటీ ఉంటుందని పరిశీలకులు అంచనాకు వచ్చారు వికారాబాద్ నియోజకవర్గ నుంచి బి ఆర్ ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ మధ్య ప్రధాన పోటీ ఉంటుంది 2018 ఎన్నికల్లో వీరి మధ్య గట్టి పోటీ ఉన్న స్వల్ప మెజారిటీతో మాజీమంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ రెండు పర్యాయాలు ఓటమిపాలయ్యారు ఇప్పుడు జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో గట్టి పోటీ ఇవ్వడానికి ప్రయత్నాలు సాగించారు ఇప్పటికే ఇద్దరు అభ్యర్థులు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు అందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ తరఫున టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇప్పటికే ఒకసారి ప్రచారం చేశారు మరోసారి ప్రచారం చేసే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి అలాగే బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మెతుకు ఆనంద్ తరఫున రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఇప్పటికే ప్రచారం చేశారు రెండోసారి వికారాబాద్ మర్పల్లి మండలాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి వికారాబాద్ లో మకాం వేసి బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ గెలుపు కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు బి ఆర్ ఎస్ పార్టీ నుంచి అసమ్మతి వర్గం కాంగ్రెస్ పార్టీలో కలిసిన కారణంగా వారు లేని లోటును పూడ్చడానికి ఎంపీ రంజిత్ రెడ్డి ఎత్తులపై ఎత్తులు వేసి ఓటర్లను ఆకట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు అందులో భాగంగానే ఎంఐఎం ఎంపీ అసవుద్దీన్ ఓవైసీ సహకారంతో మైనార్టీ ఓటర్లకు గాలం వేసే పనిలో నిమగ్నమయ్యారు అలాగే తాండూర్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి బి ఆర్ ఎస్ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు డి బి సి సి చైర్మన్ మనోర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరి టిక్కెట్ దక్కించుకున్నారు ఇప్పుడు వీరి మధ్య రసవత్తర పోటీ జరుగుతుంది ఇద్దరు ఒకే పార్టీలో పనిచేసి అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ శత్రువులు అయ్యారు నిన్న మొన్నటి వరకు స్నేహితులుగా ఉన్న వీరు రాజకీయ శత్రువులుగా మారి ఎన్నికల్లో గెలుపొందడానికి కసరత్తు చేస్తున్నారు ఇప్పటికే ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ముందంజలో ఉన్నారు గ్రామాల్లో పర్యటించి జల్లెడ పట్టి ఓట్లు వేయించుకోవడానికి కృషి చేస్తున్నారు అలాగే కొడంగల్ నియోజకవర్గంలో హేమాయమీలు పోటీ చేస్తున్నారు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సిట్టింగ్ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి మధ్య పోటీ జరుగుతుంది టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి రేసులో ఉన్న కారణంగా ఇక్కడ పోటీ రసవత్తంగా మారింది ముఖ్యమంత్రి అభ్యర్థిని ఓడించడానికి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి తో పాటు పార్టీ ముఖ్య నాయకులు మఖం వేసి ఓడించే ప్రయత్నంలో ఉన్నారు ఇద్దరు వ్యక్తుల మధ్య గట్టి పోటీ ఉండడంతో కొడంగల్ నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు నాయకుల మధ్య పరస్పర దాడులు మొదలయ్యాయి బుధవారం రాత్రి బి ఆర్ ఎస్ కాంగ్రెస్ కార్యకర్తల మధ్య పరస్పర దాడులు జరిగాయి ఈ దాడుల్లో బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన నాయకుల వాహనాలు ధ్వంసమయ్యాయి ఈ నియోజకవర్గంలో ఉధృత పరిస్థితి నెలకొంటుంది అనుక్షణం ఏం జరుగుతుందోనని టెన్షన్ తో జనం ఉన్నారు టి పి సి సి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని గెలిపించడానికి మాజీ ఎమ్మెల్యే గురునాథ్ రెడ్డి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు ఆయనకు అనేక గ్రామాలపై పట్టు ఉంది అలాగే సిట్టింగ్ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి దాదాపు 1000 కోట్లతో కొడంగల్ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు గతం కంటే అభివృద్ధి పనుల్లో కొడంగల్ దూసుకుపోతోంది కానీ ఓటర్లు ఎవరు వరిస్తారో చూడాల్సి ఉంటుంది అలాగే పరిగి నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి మధ్య గట్టి పోటీ ఉంది ప్రాణహిత చేవెళ్ల పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కోసం మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఉద్యమించారు పశ్చిమ రంగారెడ్డి జిల్లా అభివృద్ధి కోసం ఆయన పోరాటం జరిగింది. అదే సానుభూతితో అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందడానికి ప్రయత్నిస్తున్నారు అలాగే పరిగి నియోజక వర్గ ఎమ%ా

# కాంగ్రెస్ వెనక కాషాయం...

### తెలంగాణలో సుస్థిరపాలను అవసరం
### శాంతి భద్రతలకు భంగం కలిగించే పార్టీలను ఓడించాలి
### ఎంపీ అసవుద్దీన్ ఓవైసీ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 15( జనవాహిని న్యూస్): కాంగ్రెస్ పార్టీ వెనుక కాషాయం జెండా పార్టీ ఆర్ఎస్ఎస్ మద్దతు ఉందని ఆ పార్టీ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మైనారిటీలకు పిలుపునిచ్చారు వికారాబాద్ పట్టణంలోని చిగుల్లపల్లి గ్రౌండ్లో జల్సా హాలత్- ఈ-హజార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ ఏజెంట్ గా పనిచేస్తున్నారని అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వెనుక ఆర్ఎస్ఎస్ మద్దతు ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు వికారాబాద్ జిల్లాలోని తాండూర్ కొడంగల్ పరిగి వికారాబాద్ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని మైనార్టీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ బాధ్యతలు చేపట్టారని అప్పటినుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న 60 ఏళ్లలో మైనార్టీ ప్రజలపై దాడులు జరిగాయని అన్నారు మతత్వ వ్యక్తులుగా ముద్ర వేసి తీవ్రవాదులుగా చిత్రీకరించి ఎన్ కౌంటర్ చేశారని అమాయక యువకులను పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు బైంసా రాజస్థాన్ లో జరిగినటువంటి సంఘటనలను మైనార్టీ ప్రజలు మర్చిపోలేదని అన్నారు మతత్వాన్ని ప్రోత్సహించి మైనార్టీలపై దాడులకు పాల్పడే కాంగ్రెస్ బిజెపి పార్టీలను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలని కోరారు ఎంఐఎం పార్టీ నాయకులు డబ్బులకు అమ్ముడుపోయారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు ఎక్కడైతే మతత్వాన్ని ప్రోత్సహించే అభ్యర్థులు పోటీ చేస్తున్నారు అక్కడ కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థులను నిలబెట్టలేదని పరోక్షంగా మతత్వాన్ని ప్రోత్సహిస్తుందని ఆరోపించారు రాహుల్ గాంధీ ఎక్కడ నుంచి పోటీ చేసిన అక్కడ తాను వెళ్లి ఆయనకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తానని తెలియజేశారు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ బహుజనుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని మరోసారి బి ఆర్ ఎస్ పార్టీని గెలిపించాలని మైనార్టీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు మైనారిటీలపై దాడి చేసే పార్టీలకు మద్దతు ఇవ్వకూడదని మైనార్టీలను ప్రోత్సహించి ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చేసే బి ఆర్ ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు ఈ మేరకు ఈ కార్యక్రమంలో మైనార్టీ ప్రజలచే చేతులెత్తి తీర్మానం చేయించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీనిస్తాయని




అమాయక మైనార్టీ యువకులు బలి అవుతారని వారి బలిదానాలను ఆపవలసిన బాధ్యత మైనార్టీ ప్రజలపై ఉందని అన్నారు ఎంఐఎం పార్టీ ఎవరికి తలవంచదని మంచిని కోరుకునే ప్రభుత్వానికి సహకరిస్తుందని అన్నారు జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో బి.ఆర్.ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు

# తెలంగాణ కోసం ఉద్యమం చేశాం

### - ఉద్యోగలు రావనే స్వతంత్ర అభ్యర్థిగా మీ ముందుకు
### - నిరుద్యోగ భృతి అని మాయ మాటలు
### -స్వతంత్ర అభ్యర్థి ఎం విజయేందర్

తాండూర్ నవంబర్ 15 జనవాహిని న్యూస్ :- తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధన కోసం ఉద్యమించామని తాండూర్ ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి ఏం విజయేందర్ గుర్తు చేశారు. ఎంతో మంది ఉద్యమ కారుల ప్రాణ త్యాగం తదుపరి రాష్ట్రం ఏర్పడ్డాక ఉద్యోగాలు వస్తాయనుకుంటే వయస్సు మీద పడి వృద్ధప్య పెన్షన్ %ఎబ% దగ్గరవుతున్నామని స్వతంత్ర అభ్యర్థి ఏం విజయేందర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 30న జరిగే సర్వత్రిక ఎన్నికలలో పోటీలో ఉంటున్న తనను నిరుద్యోగ భృతి రాని ప్రతి ఒక్కరు నన్ను ఆదరించాలని స్వతంత్ర అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న నన్ను ఆదరించేందుకు,బ్రెష్, గుర్తుకు ఓటు వేయాలని కోరారు. రాష్ట్రంలో ఈ పాలకులు ఉన్నంతకాలం నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయనుకుంటే వృద్ధప్యం వస్తుందన్నారు. ప్రస్తుతం జరగనున్న ఎన్నికలలో అధికార బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. పెద్ద ఎత్తున చదివితే ఉద్యోగాలు వస్తాయి అనుకుంటే పేద కుటుంబాలకు ఆ చదువులు దండగ అనే విధంగా మారాయని అన్నారు. ఎంత చదివినా కూలీ పనిలకు తప్ప ఉద్యోగాలకు పనికిరామేమో అనే విధంగా నేటి ప్రభుత్వాలు నిరుద్యోగ యువతపై చులకన చేస్తున్నాయన్నారు. డబ్బుకు మద్యానికి మాయమాటలకు నమ్మద్దని పిలుపునిచ్చారు. ఇలాంటి మాయదారి మాటలు కొత్తేమి కాదని ప్రతి ఐదు






సంవత్సరాలకు చెప్పే మాటలే అని గుర్తు చేశారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో సీసీటీవీల నిఘా

## జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 15( జనవాహిని న్యూస్):అసెంబ్లీ ఎన్నికలలో సీసీటీవీ ల ద్వారా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారుజిల్లాలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సీసీటీవీ ల ద్వారా గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని ఎస్పీ తెలిపినారు. జిల్లాలో లో ఇప్పటికే ఏర్పాటు చేసి చెక్ పోస్ట్ ల దగ్గర,సమస్యత్మకమైన గ్రామాలలో సీసీటీవీ లు ఏర్పాటు చేయడం జరిగింది. మొత్తంజిల్లాలోఇప్పటి వరకు ఏర్పాటు చేసిన 6086 సీసీటీవీ ల ద్వారా ఎన్నికలను పర్యవేక్షించడం జరుగుతుంది. ఎక్కడ ఎలాంటి అలజడి జరిగిగిన, శాంతిభద్రతలకు ఎవరైన ఇబ్బందులు కల్గించిన రికార్డు జరిగే విధంగా ఇప్పటికే జిల్లాలో అన్ని చోట్ల సీసీటీవీ లు ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా సమస్యత్మాక గ్రామాలలో ముఖ్యమైన కూడళ్ళ లో,పోలింగ్ కేంద్రాల నుండి 100 మీటర్స్ అవతల, పోలింగ్ కేంద్రాల చుట్టు సీసీటీవీ లు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కమాండ్ %ఉ% కంట్రోల్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుంది. ఎవరైనా ఎన్నికల రోజున శాంతిభద్రతలకు విగతం కలిగే విధంగా అలజడులు సృష్టించిన, ఎన్నికాల నిర్వహణకు వచ్చిన అధికారులకు



ఇబ్బందులకు గురిచేసిన సీసీటీవీల ద్వారా ఆధారాలు సేకరించి కేసులు చేయడం జరుగుతుంది.

దయచేసి జిల్లా ప్రజలు ఇట్టి విషయాన్నీ దృష్టిలో పెట్టుకొని జిల్లాలో ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణం లో జరిగేవిధంగా చూడాలని జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి తెలిపారు

# ఓట్ల లెక్కింపు కేంద్రం స్ట్రాంగ్ రూములో పరిశీలన

### జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 15( జనవాహిని న్యూస్):శాసనసభ ఎన్నికల సందర్భంగా పరిగి పట్టణంలోని మార్కెట్ యార్డులో చేపట్టిన ఓట్ల లెక్కింపు కేంద్రం మరియు స్ట్రాంగ్ రూములను సాధారణ ఎన్నికల పరిశీలకులు, జిల్లా ఎస్పీ కోటిరెడ్డి లతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పరిశీలించారు.బుధవారం పరిగి పట్టణంలోని మార్కెట్ యార్డులో డిసెంబర్ 3న నిర్వహించే ఓట్ల లెక్కింపు సందర్భంగా, కౌంటింగ్ కేంద్రంలో చేపట్టిన మరమ్మతు పనులను పరిశీలిస్తూ ఆయన మాట్లాడుతూ నాణ్యమైన పనులను చేపట్టి వేగవంతంగా నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. పరిగి, వికారాబాద్, తాండూర్, కొడంగల్ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలలో చేపట్టిన పనుల వివరాలను సాధారణ ఎన్నికల పరిశీలకులకు కలెక్టర్ వివరించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద చేపడుతున్న పనులు, వసతులు, సదుపాయాలను పరిశీలించిన పిదప పరిశీలకులు సంతృప్తి వ్యక్తపరిచారు .సాధారణ ఎన్నికల పరిశీలకులు ఆకాష్, సుధాకర్ జైలాక్సో, ఎస్పీ కోటిరెడ్డి, వికారాబాద్ రిటర్నింగ్ అధికారి విజయ కుమారి, ఆర్ అండ్ బి డి సురేందర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామ్ రెడ్డి, తాహసిల్దార్ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# మైక్రో అబ్జర్వర్ ర్యాండ మైజేషన్ నిర్వహణ

### జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 15( జనవాహిని న్యూస్): బుధవారం నాడు కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికల సాధారణ పరిశీలకులు పి. ఆకాష్, సుధాకర్ జైలాక్సో ల సమక్షంలో, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు సి. నారాయణరెడ్డి పోలింగ్ సిబ్బంది మరియు మైక్రో అబ్జర్వర్ ల రెండవ విడుత ర్యాండమైజేషన్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని పరిగి, వికారాబాద్, తాండూర్, కొడంగల్ నియోజక వర్గాలకు సంబంధించి రెండవ విడత ర్యాండమైజేషన్ ద్వారా నియోజకవర్గాల వారీగా పిఓలు, ఏపీఓ, ఓపిఓలు, మైక్రో అబ్జర్వర్ల ఎంపిక నిర్వహించడం జరిగిందన్నారు. రెండవ విడుత ర్యాండమైజేషన్ కార్యక్రమం ద్వారా ఎంపిక కాబడిన సిబ్బందికి ఈనెల 21, 22, 23 తేదీలలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియజేసినారు. అనంతరం మైక్రో అబ్జర్వర్ లు ర్యాండమైజేషన్ చేపట్టారు. అవసరమైన 241 మంది మైక్రో అబ్జర్వర్లతో పాటు, రిజర్వ్ మైక్రో అబ్జర్వర్ల ఎంపిక ప్రక్రియను పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్డిఓ కృష్ణన్,జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి, ఈడియం మహమూద్ అలీ, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ బీఆర్ఎస్ పార్టీలో చేరిన

### - మాజీ వైస్ చైర్మన్ అలీమ్



తాండూర్ నవంబర్ 15 జనవాహిని న్యూస్ :- తాండూరు పట్టణంలో కాంగ్రెస్ కు గుడ్ బాయ్ చెప్పి ఆ పార్టీకి ఊహించని షాకిచ్చారు. తాండూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అలీం తన అనుచరులు కార్యకర్తలతో కాంగ్రెస్ కు గుడ్ బాయ్ బై చెప్పి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా వేసి బీఆర్ఎస్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అలీమ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఏళ్లుగా సేవలు అందించామని ఆ పార్టీలో తెగిన గుర్తింపు లేకపోవడంతోనే అ పార్టీని వీడల్సి వచ్చిందని చెప్పారు. అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ తాండూరు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆదర్శనీయమని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ సయ్యద్ బషరత్ అలీ, సుల్తాన్ భాయ్, నవాబ్ భాయ్, ఇస్మాయిల్ ఖాన్, ముజాఫర్, మోయిస్, బషీర్ భాయ్, కయ్యూం ఖురాన్, జహంగీర్, సత్తార్, అబ్దుల్ జఫార్, గులామ్, ఖాజుద్దీన్ లతో పాటు సుమారు 350 మందికి పైగా కాంగ్రెస్ లీడర్లు, కార్యకర్తలు ఉన్నారు. వారందరికీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన అనంతరం అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బీజేపీ ప్రభుత్వం వైపే ప్రజల చూపు

## ఛతీస్‌గడ్, మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ

ఛతీస్‌గడ్,నవంబర్15 ఛతీస్‌గడ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ప్రధాన పార్టీలన్నీ కూడా ప్రచారాలతో హోరెత్తిస్తున్నాయి. ఈ క్రమంలోనే బీజేపీ కూడా తన స్టార్ క్యాంపెయినర్లతో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తోంది. ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రెండు రాష్ట్రాల్లో నిర్వహించిన ర్యాలీలకు విశేషమైన ప్రజాదరణ లభించింది. ఆయన తన ఎన్నికల ప్రచార అనుభవాలను ట్విట్టర్ ద్వారా ప్రజలతో పంచుకున్నారు. ఛత్తీస్‌గడ్ ఎన్నికల ప్రచారం గురించి ప్రస్తావిస్తూ.. 'ఈసారి ఛత్తీస్‌గఢ్ ఎన్నికల ప్రచారంలో నా అనుభవాలు అద్భుతంగా, అపురూపంగా ఉన్నాయి. 'ఛత్తీస్‌గర్హియా - చాలా ఉత్తమమైనది'. కొత్త ఆశలు, కొత్త శక్తితో తమ రాష్ట్రాన్ని మరింత మెరుగ్గా, ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు ఛత్తీస్‌గడ్ ప్రజలు ఎంతగానో కష్టపడుతున్నారు. ఛత్తీస్‌గడ్‌ను దుష్పరిపాలన, అవినీతి బారి నుంచి ఎవరైనా విముక్తం చేయగలిగితే అది బీజేపీ మాత్రమేనని వారికి తెలుసు. బీజేపీ చేసింది, బీజేపీ మాత్రమే అభివృద్ధి చేస్తుంది' అని ప్రధాని మోదీ అన్నారు. ఛత్తీస్‌గడ్ రానున్న కొద్ది సంవత్సరాల్లో 25 ఏళ్లు పూర్తి చేసుకోనుంది. నేడు రాష్ట్రంలో తొలిసారిగా ఓటు వేయబోతున్న యువత ఛత్తీస్‌గడ్ సుభిక్షంగా ఉండాలని కలలు కంటూ ముందుకు సాగుతున్నారు. రాబోయే 25 ఏళ్లలో అభివృద్ధి చెందిన భారతదేశం అనే ప్రతిజ్ఞతో పాటు, అభివృద్ధి చెందిన ఛత్తీస్‌గడ్ ప్రతిజ్ఞ కూడా చేస్తారు. అభివృద్ధి చెందిన ఛత్తీస్‌గడ్-అభివృద్ధి చెందిన భారతదేశం కోసం తన జీవితంలోని రాబోయే 25 సంవత్సరాలను అంకితం చేయాలని యువత లక్ష్యంగా పెట్టుకున్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల యువత బీజేపీ అభివృద్ధి నమూనాతో అనుసంధానం అవుతున్న తీరు ఎంతో ప్రోత్సాహకరంగా ఉంది. ఈ విధంగా ఛత్తీస్‌గడ్ యువత సరికొత్త శక్తితో మార్పు తీసుకొచ్చేందుకు ఓ కొత్త అధ్యాయాన్ని లిఖించబోతోంది. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన మహతారీ, మన సోదరీమణులు, కుమార్తెలు కూడా రాష్ట్ర అభివృద్ధిలో తమవంతు కృషి చేశారు. నేడు, భారతదేశం మహిళా సాధికారత కోసం ప్రయత్నాలు చేస్తున్న తీరు, ఛత్తీస్‌గడ్‌లో కూడా దాని ప్రభావాన్ని చూడవచ్చు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం ఖాయం. ప్రజలు బీజేపీ సుపరిపాలనను విశ్వసిస్తున్నారని, బీజేపీ తన ప్రతీ తీర్మానాన్ని నెరవేర్చడానికి కట్టుబడి ఉంది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో త్వరలోనే అధికారంలోకి వచ్చే బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు, శ్రేయస్సు కోసం హామీ ఇస్తుందని అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. మరోవైపు మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం గురించి ప్రస్తావిస్తూ.. ' ప్రజల నుంచి ఆశీర్వాదం పొందాలనే ప్రయత్నంతో చేసిన మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చాలా ప్రత్యేకమైనది. రాష్ట్రంలోని నలుమూలలకు వెళ్లి అనేక మందిని కలిశాను. బీజేపీపై ప్రజలకు ఉన్న అభిమానం, వారికి ఉన్న విశ్వాసమే మా అతిపెద్ద ఆస్తి. రాష్ట్రంలోని మహిళా శక్తి ఈ ఎన్నికల్లో ముందుకు వచ్చి బీజేపీ జెండాను అందిపుచ్చుకుంది. మహిళా సాధికారతకు బీజేపీ ఎంత ప్రాధాన్యతనిస్తుందో, అదే విధంగా మహిళలు తిరిగి బీజేపీ



ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఆశిస్తున్నారు. నేటి కొత్తతరం.. రాబోయే 25 సంవత్సరాల్లో భారతదేశం ఎలా ఉండబోతోందోన్నది కలలు కంటున్నారు. అందుకే యువత భుజం భుజం కలిపి అభివృద్ధి చెందిన భారతదేశ తీర్మానాన్ని అమలులోకి తీసుకురావడానికి ముందుకు సాగుతున్నారు' అని మోదీ అన్నారు. బీజేపీ మాత్రమే మధ్యప్రదేశ్‌ను 21వ శతాబ్దపు అభివృద్ధి చెందిన మధ్యప్రదేశ్‌గా మార్చగలదని ప్రజలకు అచంచల విశ్వాసం ఉంది. మధ్యప్రదేశ్ ప్రజలు డబుల్ ఇంజిన్ ప్రభుత్వ ప్రయోజనాలను చూస్తున్నారు. దాని అవసరాన్ని కూడా అర్థం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ వంశపారంపర్య రాజకీయాలు, నెగిటివిటీపై మధ్యప్రదేశ్ ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నది ఈ ప్రచార ర్యాలీల్లో కనిపిస్తోంది. అభివృద్ధి చెందిన మధ్యప్రదేశ్ కోసం బీజేపీని, అభివృద్ధి చెందిన భారతదేశం కోసం కమలాన్ని ఎన్నుకోవాలని ఓటర్లందరినీ కోరుతున్నాను అని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

# అర్ధరాత్రి అక్రమ మద్యం తరలింపు



జడ్చర్ల,నవంబర్15 మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో మద్యం తరలింపు కలకలం రేపుతోంది. పట్టణంలోని ఓ హోటల్ వద్ద జాతీయ రహదారి 44పై వాహనాలను తనిఖీలు నిర్వహిస్తున్నారు జీఎస్టీ అధికారులు. ఇంతలో ఓ డీసీఎం వాహనాన్ని నిలిపి సోదాలు చేశారు. మద్యంతో కూడిన కాటన్ బాక్సులు దర్శనమిచ్చాయి. దీన్ని చూసిన అధికారులు అవాక్కయ్యారు. రూ .10లక్షల విలువైన 550కాటన్ల మద్యంను గుర్తించారు. ఇంత పెద్ద మొత్తంలో యధేచ్ఛగా తరలిస్తుండడం అధికారులను ఆశ్చర్యానికి గురిచేసింది. వాహనం డ్రైవర్‌ని ఆరా తీశారు. మద్యం తరలింపునకు సంబంధించిన బిల్లులు అడిగారు. వెనకాల మద్యం లోడుకు చెందిన వ్యక్తులు వస్తున్నారని చెప్పడంతో వాహనాన్ని పక్కకు నిలిపివేశారు. ఇంతలోనే విషయం తెలుసుకున్న సదరు వ్యక్తులు. అధికారుల వద్దకు చేరుకొని ఆగ్రహంతో ఊగిపోయారు. తమ వాహనాలను ఆపడానికి మీరెవరు అంటూ చెలరేగిపోయారు. అధికారుల మొబైల్ ఫోన్లు లాగేసుకున్నారు. సోదాలు జరుపుతున్న క్రమంలో తీసిన వీడియోలు, ఫోటోలను తొలగించారు. గుర్తుతెలియని వ్యక్తులంతా చుట్టుముట్టి డీసీఎం వాహనాన్ని ముందుకు తరలించారు. జరిగిన ఘటనపై పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వాహనాన్ని ట్రేస్ చేసి అదుపులోకి తీసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి మద్యం ఎవరిదో తెల్చేపనిలో ఉన్నారు. మద్యం పట్టివేత సమయంలో చోటుచేసుకున్న పరిణామాలపై జీఎస్టీ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అధికారుల మొబైల్ ఫోన్లు లాక్కొని, తనిఖీల వీడియోలు తొలగించి, వాహనాన్ని తీసుకెళ్ళిన అంశాలను ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ విధులకు ఆటంకం కలిగించారని, మొబైల్ ఫోన్లు లాక్కున్నారని జడ్చర్ల పోలీస్ స్టేషన్‌లో డిప్యూటీ స్టేట్ టాక్స్ కమిషనర్ అశోక్ కుమార్ కంప్లైంట్ చేశారు. తన నెంబర్ తీసుకొని ఓ వ్యక్తి మిస్డ్ కాల్ ఇచ్చాడని ఆ నంబర్‌ను సైతం ట్రేస్ చేయాలని పేర్కొన్నారు. ఘటనపై దర్యాప్తు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

# కాంగ్రెసోళ్లు దొంగలు..

## రేవంత్‌రెడ్డి ఓ బ్రోకర్ : మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి రూరల్, నవంబర్ 15 : కాంగ్రెసోల్లు(%జశీఅస్త్రతీవంంఎవఅ%) దొంగలని, వారు పాలించే రాష్ట్రాల్లో తెలంగాణ పథకాలు ఎందుకు అమలు చేయడం లేదని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు (%వీఱఅఱర్‌వతీ జుతీతీఋఎవశ్రీశ్రీఱ%) అన్నారు. బుధవారం జనగామ జిల్లా పాలకుర్తిలో గొల్లకుర్మల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తొలుత గొల్లకుర్మలు ఒగ్గు డోలు విన్యాసాలు, బోనాలు, శివసత్తుల పూనకాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మంత్రి ఎర్రబెల్లికి మేకపిల్ల, గొంగడి బహూకరించారు.అనంతరం దయాకర్‌రావు మాట్లాడుతూ.. సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన సారథి సీఎం కేసీఆర్ అని అన్నారు. ఓటు అనే వజ్రాయుధాన్ని ఆలోచించి వేయాలని, తొందరపడి ఓటు వేయొద్దన్నారు. ప్రజల కోసం పని చేసే నాయకులకు మాత్రమే ఓటు వేయాలన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలన లో గొల్లకుర్మలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. గొల్ల కుర్మలకు అండగా నిలిచింది సీఎం కేసీఆర్ అని కొనియాడారు. గొర్రెల యూనిట్ల ను అత్యధికంగా పాలకుర్తిలో పంపిణీ చేశానన్నారు.మూడు పంటలు కావాల్నా%శా%మూడు గంటల కరెంట్ కావాల్నా అని అడిగారు. టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బ్రోకర్ మాటలు మాట్లాడుతున్నాడని ధ్వజమెత్తారు. 10హెచ్‌పీ మోటర్ పెట్టి మూడు గంటల కరెంట్ ఇస్తా అని మాట్లాడడం సిగ్గుచేటని, ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. ఆపత్కాలంలో అండగా ఉన్నానని, గొల్ల కుర్మలు తనకు అండగా ఉంటే నేను వారికి అండగా నిలుస్తానన్నారు.రెండో విడత గొర్లు అందరికి ఇప్పిస్తాన న్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తాను 70వేల మెజారిటీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్‌రావు , ఎన్నారై ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి , గొల్లకుర్మ సంఘం నాయకులు పండుగ నారాయణ, చిలువేరు పెంటయ్య, బొమ్మరబోయిన నాగరాజు, మాజీ కల్నల్ ప్రముఖ వైద్యుడు మాచర్ల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# జమ్మూ కశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

## అదుపుతప్పి లోయలో పడ్డ బస్సు

## 36 మంది మృతి, మరో 22 మంది తీవ్రంగా గాయాలు

శ్రీనగర్,నవంబర్15: జమ్మూ కశ్మీర్‌లో బుధవారం (నవంబర్ 15) ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న బస్సు అదుపుతప్పి 300 అడుగుల ఎత్తునుంచి లోయలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో 36 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 22 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో కొంత మంది పరిస్థితి విషయమంగా ఉంది. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. కిష్త్వాఢ్ నుంచి జమ్మూ వెళ్తున్న బస్సు అదుపు తప్పి లోయలో పడిపోయినట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. జమ్మూలోని దోడా జిల్లాలో బటోత్-కిష్త్వాఢ్ జాతీయ రహదారిపై నంబర్ %జీఖ02జచీ%-6555 కలిగిన బస్సు చీనాబ్ నది కాలువలో పడిపోయింది. ప్రమాదంలో బస్సు నుజ్జునుజ్జయ్యింది. కిష్త్వాఢ్ నుంచి సుమారు 50 మంది ప్రయాణికులతో బుధవారం ఉదయం బస్సు బయలుదేరింది. ఈ క్రమంలో తృంగాల్-అస్సార్ ప్రాంతానికి చేరుకోగానే ఒక్కసారిగా అదుపుతప్పిన బస్సు దాదాపు 300 అడుగుల లోయలో ఉన్న చీనాబ్ నదీ కాలువలో జారిపడింది. బటోటే-కిష్త్వార్ జాతీయ రహదారిపై ట్రుంగల్-అస్సార్ సమీపంలో రోడ్డుపై నుంచి జారి 300 అడుగుల లోయలో బస్సు పడిపోయింది. ఈ దుర్ఘటనలో ఇప్పటి వరకూ 36 మంది ప్రయాణికులు మృతి చెందినట్లు సమాచారం. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని దోడాతోపాటు కిష్త్వాఢ్ జనరల్ ఆసుపత్రులకు తరలించారు. సమాచారం తెలుసుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. తీవ్రంగా గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించేందుకు హెలికాప్టర్ సేవలను సిద్ధం చేసినట్లు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు. అక్కడి పరిస్థితులను ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. మృతదేహాలను వెలికి తీశారు. దోడాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ సోషల్ మీడియా వేదికగా సంతాపం వ్యక్తం చేశార. అవసరాన్ని బట్టి అన్ని సహాయం చర్యలు చేపడతామని, నిరంతరం వారితో టచ్‌లో ఉంటానని తన పోస్టులో తెలిపారు. అలాగే ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ50 వేల చొప్పున ప్రధాన మంత్రి నష్టపరిహారం ప్రకటించినట్లు ఆయన తెలిపారు.

# ఎన్డీయే కూటమిలో జనసేన పార్టీ భాగస్వామ్య పక్షం

హైదరాబాద్,నవంబర్15 బీజేపీ-జనసేన పార్టీల మధ్య బంధంపై బీజేపీ బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్డీయే కూటమిలో ఇప్పటికీ జనసేన పార్టీ భాగస్వామ్య పక్షంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీజేపీతో జనసేన పొత్తు ఉందని చెప్పారు. నరేంద్ర మోదీ మరోసారి ప్రధాని కావాలని పవన్ కల్యాణ్ కోరుకుంటున్నారని చెప్పారు. హైదరాబాద్ సభలోనూ ఈ విషయాన్ని పవన్ చెప్పారని అన్నారు. బీజేపీ-జనసేన బంధం భవిష్యత్తులో మరింత బలపడుతుందని జీవీఎల్ ధీమా వ్యక్తంచేశారు. ఏపీలో టీడీపీ-జనసేన కలిసి పనిచేస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో రెండు పార్టీల మధ్య పొత్తు ఉంటుందని ఇప్పటికే ఆ పార్టీలు క్లారిటీ ఇచ్చేశాయి. ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీలనివ్వమని.. బీజేపీ కూడా తమతో కలిసి వస్తుందని పలు సందర్భాల్లో పవన్ కల్యాణ్ ఆశాభావం వ్యక్తంచేశారు. బీజేపీతో పొత్తు కోసం టీడీపీ అధిష్టానం కూడా ప్రయత్నాలు చేసినా.. దీనిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే హైదరాబాద్‌లో బీసీ ఆత్మగౌరవ సభలో ప్రధాని మోదీతో కలిసి పవన్ కల్యాణ్ వేదికను పంచుకోవడం రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. అటు టీడీపీ %--% జనసేన ఉమ్మడి మేనిఫెస్టోకు సంబంధించిన చర్చల ప్రక్రియను కూడా ఆ పార్టీల నేతలు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో జనసేనతో బీజేపీ బంధంపై ఎంపీ జీవీఎల్ చేసిన వ్యాఖ్యలు ఏపీ రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారాయి.

# తాండూరులో స్వతంత్ర అభ్యర్థికి చెప్పులో గుర్తు

## - నేను మోసం చేస్తే  మీ దగ్గర పెట్టుకోండి?

## - నేను కోరుకున్న గుర్తే వచ్చింది

## ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ ముస్తఫా రిజ్వాన్



తాండూర్ నవంబర్ 15 జనవాహిని న్యూస్ :- తాండూరు అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి మహమ్మద్ ముస్తఫా రిజ్వాన్ కు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు చెప్పుల గుర్తులు కేటాయించారు. దీంతో ఆనందోత్సవంలో మునిగిపోయిన స్వతంత్ర అభ్యర్థి రిజ్వాన్ ఎన్నికల అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నేను చేసిన తప్పిదంతో అభివృద్ధి జరగకపోవడంతో ఎంతోమంది ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని దీనికి పశ్చాతాప పడుతూ చెప్పుల దండలు మెడలో వేసుకొని చెప్పులతో కొట్టించుకున్నానని గుర్తు చేశారు. మరోసారి తప్పు చేసిన ఎన్నికల అధికారులు కేటాయించిన ఈ గుర్తు మీ దగ్గర పెట్టుకొని మరీ నాపైన నిలదీసి అడిగి హక్కును కల్పిస్తూ నా సంతకంతో కూడిన నోటరీ పత్రాన్ని సైతం మీకు ఇస్తున్నానని చెప్పారు. ఈనెల 30న జరిగే ఎన్నికలలో ఇన్నాళ్లపాటు పాలకుల పనితీరును వ్యతిరేకించిన ప్రతి ఒక్కరు తనకు మద్దతునిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న నాకు ఎన్నికల అధికారులు కేటాయించిన చెప్పుల గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేస్తారని ఆశించారు.

# చైనాలో కరోనా మళ్లీ వ్యాప్తికి అవకాశం!!

## చలికాలం సమీపిస్తుండటంతో చైనా అంతటా హెచ్చరికలు

## వ్యాధిగ్రస్తులు టీకాలు వేయించుకోవాలని నిపుణుల సూచన




వుహాన్,నవంబర్15):లికాలం సమీపిస్తుండటంతో, కరోనా వైరస్ మళ్లీ వ్యాప్తి చెందుతుందని చైనా అంతటా హెచ్చరికలు జారీ చేసింది అక్కడి ప్రభుత్వం. వృద్ధులు, వ్యాధిగ్ర స్తులు టీకాలు వేయించుకోవాలని నిపుణులు సూచించారు. అక్టోబర్‌లో దేశవ్యాప్తంగా మొత్తం 209 కొత్త తీవ్రమైన కోవిడ్-19 కేసులు, 24 మరణాలు నమోదయ్యాయని చైనా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ తెలిపింది. కరోనా పరివర్తన చెందిన వైవిధ్యాల కారణంగా సంక్రమణ వ్యాప్తి పెరిగిందని కూడా చెప్పింది.. ముఖ్యంగా %శదీదీ% రకం కరోనా అన్నింటిలోనూ ఎక్కువగా వ్యాపిస్తున్నట్లు కనిపిస్తోంది. చైనాకు చెందిన టాప్ రెస్పిరేటరీ స్పెషలిస్ట్ ఝూంగ్ నాన్షాన్ దీని గురించి ప్రజలను హెచ్చరించారు. అంటే శీతాకాలంలో కరోనా సంభవం పెరిగే అవకాశం ఉందని, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు వీలైనంత త్వరగా టీకాలు వేయించుకోవాలని ఆయన సూచించారు.శీతాకాలం సమీపిస్తున్న కొద్దీ, కోవిడ్-19 ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదంతో పాటు, మైకోప్లాస్మా న్యుమోనియా, ఇన్‌ఫ్లుఎంజా వైరస్ కేసులు కూడా ఇటీవలి వారాల్లో పెరుగుతున్నాయి. వచ్చే వసంతకాలం వరకు బహుళ శ్వాసకోశ వ్యాధికారక అంటువ్యాధుల గురించి సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ హెచ్చరించింది. కరోనావైరస్ మ్యుటేషన్‌కు గురవుతోందని, అయితే కాలక్రమేణా వారి యాంటీబాడీ స్థాయిలు తగ్గుతున్నందున సాధారణ ప్రజల రోగనిరోధక శక్తి తగ్గుతోందని చైనా వైద్యులు నివేదించారు. కాబట్టి శీతాకాలంలో కోవిడ్-19 సంభవం పెరగవచ్చు. అలాగే, శరదృతువు, శీతాకాలం అధిక ఇన్ఫ్లుఎంజా రేట్లు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. కాబట్టి కరోనా సహ-సంక్రమణల గురించి కూడా తెలుసుకోవాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. శీతాకాలంలో నివారణ, నియంత్రణ చర్యలను క్రమం తప్పకుండా పాటించాలని చెబుతున్నారు. దాని గురించి పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం కూడా లేదని వారు చెప్పారు. 2019 చివర్లో చైనాలోని వుహాన్ ప్రావిన్స్‌లో తొలిసారిగా కనిపించిన కరోనా వైరస్, ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని మింగేసింది. లక్షలాది మందిని ఇన్‌ఫెక్షన్లకు గురిచేస్తూ పెద్ద మహమ్మారిగా మారిపోయింది. ప్రపంచాన్ని వణికించిన వైరస్.. బయోలాజికల్ లేబొరేటరీ నుంచి లీక్ అయిందన్న ఆరోపణలను చైనా తీవ్రంగా ఖండించింది. ముఖ్యంగా, కరోనావైరస్ వేగంగా అభివృద్ధి చెందుతున్న వైవిధ్యాలతో ప్రపంచం పట్టుబడుతున్నందున చైనా వివిధ ఆంక్షలు విధించడం ద్వారా ప్రపంచంలోని ఇతర దేశాల నుండి ఒంటరిగా ఉంది.

# వికారాబాద్ మర్పల్లిలో కేటీఆర్ రోడ్ షో

## భారీగా జన సమీకరణ

## ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎంపీ రంజిత్ రెడ్డి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 15( జనవాహిని న్యూస్): వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని వికారాబాద్ పట్టణం మర్పల్లి మండలంలో రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ గురువారం పర్యటించనున్నారు వికారాబాద్ పట్టణం మర్పల్లి మండల కేంద్రంలో రోడ్ షో నిర్వహించనున్నారు ఈ విషయమే చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు వికారాబాద్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్ గెలుపు కోసం మంత్రి కేటీఆర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహిస్తున్నారు స్థానికంగా వికారాబాద్ పట్టణంలో పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి మెతుకు ఆనంద్ మర్పల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు నర్సింహారెడ్డి జెడ్పిటిసి మధుకర్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ ఎన్నికల ప్రచార రోడ్ షో ఏర్పాట్లను చూస్తున్నారు వికారాబాద్ మర్పల్లి లో జరిగే రోడ్ షో కోసం జనమును భారీగా తరలించడానికి స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు ఏర్పాట్లను చేస్తున్నారు మంత్రి కేటీఆర్ హైదరాబాద్ నుంచి హెలికాప్టర్లు బయలుదేరి వికారాబాద్ మర్పల్లి ప్రాంతానికి రానున్నారు ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ వికారాబాద్ నియోజకవర్గ అభ్యర్థి ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ గెలుపు కోసం తామంతా కృషి చేస్తున్నామని తెలియజేశారు ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ భారీ మెజారిటీతో గెలిపిస్తామని వారు తెలియజేసారు

# సంపాదకీయం

## కరెంట్ పై అర్థసత్యాలు !

కరెంట్ కావాలా ..కాంగ్రెస్ కావాలా అంటూ బిఆర్ఎస్ నేతు ప్రచారంలో ఎదురుదాడితో ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ వస్తే అంధకారంలోకి వెళతామన్న భయాలు సృష్టిస్తున్నారు. కాంగ్రెస్ వస్తే తెలంగాణ ఆగం అవుతుందన్న భయాలను రెచ్చగొడుతున్నారు. మొత్తంగా కాంగ్రెస్ భయం బిఆర్ఎస్‌ను వెన్నాడుతోంది. కరెంట్‌తో ప్రజల జీవితాలను మార్చామని చెబుతున్నారు. అయితే కరెంట్ కొనుగోళ్లపై మాత్రం మాట్లాడడం లేదు. ఎంత రేటుకు కొంటున్నారన్న వివరాలు ఇవ్వడం లేదు. దీంతో సహజంగానే అనుమానాలు వస్తున్నారు. దీనికితోడు కరెంట్ కావాలంటే బిఆర్ఎస్ అంటూ.. ఎన్నికల ప్రచారంలో ఊదరగొడుతున్నారు. రేవంత్ రెడ్డి మూడు గంటల కరెంట్ చాలంటున్నారంటూ..ప్రజలను మోసం చేసే పనిలో ఉన్నారు. ఇదే విషయాన్ని ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. సిఎం కెసిఆర్ సైతం ఇదే అంశాన్ని ప్రధానంగా ఎత్తి చూపుతున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ విసిరిన సవాళ్లను పక్కన పెట్టి ఆత్మరోణలో పడ్డారు. నిజంగా 24 గంటల కరెంట్ ఇస్తున్నామని ఎక్కడా గట్టిగా చెప్పలేకపోతున్నారు. సబ్ స్టేషన్ల వారీగా లెక్కలు చెప్పాలన్న డిమాండ్÷–కు అధికార బిఆర్ఎస్ నుంచి సమాధానం లేదు. ఉచిత విద్యుత్ పేరుతో జరుగుతున్న దోపిడీని కాంగ్రెస్ ముఖ్యంగా రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు. దీనిని ఎవరు కూడా ప్రశ్నించడం లేదు. అందుకే రేవంత్ రెడ్డి కూడా ఎదురుదాడికి దిగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కల్వకుంట్ల కుటుంబం ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోతాయని హెచ్చరిస్తున్నారు. లక్షలకోట్ల అవినీతిని కక్కిస్తామని, భూదోపిడీని బట్టబయలు చేస్తామని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ..కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీఎం కేసీఆర్ ఫ్యామిలీ కేటీఆర్, హరీష్ రావు, కవిత,



సంతోష్‌ల కరెంట్ ఊడగొడుతం అన్నారు. కరెంట్‌కు కరెంట్‌తోనే సమాధానం చెప్పేలా రేవంత్ ప్రసంగాలు, ప్రచారాలు సాగుతున్నాయి. కాళేశ్వరం పేరుతో కేసీఆర్ లక్ష కోట్లు దిగమింగాడు. వెయ్యి ఎకరాల ఫార్మ్ హౌస్ కట్టుకున్నావని అంటూ రేవంత్ విమర్శలు గుప్పించారు. హైదరాబాద్‌లో పది ఎకరాల గడీని కట్టుకున్నాడు. ఇంటికో ఉద్యోగం అని ప్రజలను మోసం చేసి తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నాడు. కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వ ఉద్యోగులకు నెల ప్రారంభంలో జీతం ఇచ్చాము. 20వ తేదీ వచ్చినా జీతాలు ఇయ్యలేని దుస్థితికి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి తెచ్చాడు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత, ఎర్రబెల్లి దయాకర్‌రావు కరెంట్ తీసేస్తా. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే దొర దగ్గర బానిసలుగా పడిఉంటారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మీకోసం ప్రశ్నిస్తారు. హామీ ఇచ్చి తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. 6 గ్యారెంటీలు ఇప్పుడు హామీ ఇస్తున్నాం, వచ్చే నెలలో అమలు చేసి తీరుతామని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ ఎన్నికలు ఆషామాషీ ఎన్నికలు కాదని, ఆత్మ బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ ఎవడిపాలైంది, ఇప్పుడు ఎవడేలుతున్నడు అని ప్రశ్నించారు. నిజానికి కాంగ్రెస్ సంధిస్తున్న ప్రశ్నలకు బిఆర్ఎస్ వద్ద సమాధానం లేదు. కరెట్ పూర్తిగా ఇస్తున్నామని ఖచ్చితంగా చెప్పడం లేదు. నిరుద్యోగుల విషయంలో మోసం చేసింది. ధరణి పేరుతో రైతులను మోసం చేసింది. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు (పనులు పూర్తి కాకముందే మేడిగడ్డ కుంగింది, అన్నారం పగిలింది.. సుందిదిళ్లకు దిక్కులేదు. లక్ష కోట్లు దిగమింగి పేక మేడలు కట్టిండన్న విమర్శలకు సమాధానం లేదు. స్వేచ్ఛ, సమానత్వం, సమాన అభివృద్ధి కోసం తెలంగాణ తెచ్చుకున్నం. త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ దొర కాళ్ల కింద నలిగిపోతోందని ఆవేదన సర్వత్రా ఉంది.

ధనిక రాష్ట్రంలో ప్రతీనెలా మొదటి తారీఖు జీతాలు ఇవ్వలేని దుస్థితి ఉంది. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని కేసీఆర్ అంటుండు..ఈ ఎన్నికలు దొరలకు ప్రజలకు మధ్య జరుగుతున్నాయని కాంగ్రెస్ ప్రచారం చేసుకుంటోంది. ఇకపోతే కేసీఆర్ ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదు. బీఆరెస్ ఆరుగురు మహిళలకు టికెట్లు ఇస్తే.. కాంగ్రెస్ 12 మంది మహిళలకు టికెట్లు ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే నిరుద్యోగ యువతకు న్యాయం జరుగుతుందని,లేకపోతే 30లక్షల మంది నిరుద్యోగ యువకులు అడవి బాట పట్టే పరిస్థితి వస్తుందని పిపిసి చీఫ్ రేవంత్ రెడ్డి హెచ్చరించారు. నిరుద్యోగ యువతి ప్రవల్లిక ఆత్మహత్య చేసుకుంటే.. కేసీఆర్ ప్రభుత్వం ఆ కుటుంబం పరువును బజారుకీడ్చిందన్నారు.

ఎలా ఆమె కేసును అభాసుపాలు చేశారో మనమంతా చూశామన్నారు. శిశుపాలుడి వంద తప్పులు పూర్తయ్యాక శిరచ్ఛేదనం జరిగింది. పాపాల భైరవుడు కేసీఆర్ వంద తప్పులు పూర్తయ్యాయి. ఈ ఎన్నికల్లో శిరచ్ఛేదనం జరగాల్సిందే.. బీఆర్ఎస్ ప్రభుత్వం నేల కూలాల్సిందేనని అన్నారు. పదేళ్లలో ప్రజలకు కేసీఆర్ చేసిందేం లేదు. తన కుటుంబ సభ్యులకు పదవులు ఇచ్చుకుండు.. సర్పంచులు బిల్లులు రాక ఆత్మహత్య చేసుకుంటుంటే.. పట్టించుకోవడం లేదు. రాష్ట్రంలో ఆడబిడ్డలు ఇంటి నుంచి బయటకు రాలేని పరిస్థితి కేసీఆర్ పాలనలో దాపురించింది. మొత్తంగా ఎన్నికల వేళ కెసిఆర్ తమ తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఎదురుదాడితో కాంగ్రెస్ ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో ప్రజల నుంచి వస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పేస్థితిలో అధికార పార్టీ లేదని తేలిపోయింది. దీనిని బట్టే బిఆర్ఎస్ చిత్తశుద్ది ఏపాటితో అర్థం చేసుకోవచ్చు.

# తెలంగాణ కాంగ్రెస్‌లో పెరుగుతున్న ఆశలు

### ప్రచారంలో రోజురోజుకూ ప్రజల నుంచి ఆదరణ - మాజీ టిడిపి సభ్యులంతా మెల్లగా కాంగ్రెస్‌కు మద్దతు

హైదరాబాద్,నవంబర్15 కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆ పార్టీ నేతల్లో తెలంగాణపై ఆశలు చిగురించాయి. తెలంగాణలో మారిన రాజకీయ పరిస్థితుల కారణంగా కాంగ్రెస్ కు కొంత అనుకూల పవనాలు వీస్తున్నాయి. అధికార పార్టీపై వ్యతిరేకత కావచ్చు, తెలంగాణ ఇచ్చిన పార్టీకి ఓసారి అవకాశం ఇద్దామనే భావన కావచ్చు. క్రమంగా కాంగ్రెస్ వైపు సమీకృతం అవుతున్నారు. జూనియర్, సీనియర్ నేతలంతా గాంధీభవన్ కు క్యూ కడుతున్నారు. వరుసగా కండువాలు కప్పుకుంటున్న నేతలతో చాలా కాలం తర్వాత గాంధీభవన్ కళకళలాడుతూ ఉన్నది. ఈసారి ఎలాగైనా కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురావాలనే పట్టుదల అసలైన హస్తం నేతల్లో బలంగా కనిపిస్తోంది. ఈ క్రమంలో ఇప్పుడిప్పుడే కాంగ్రెస్ దిక్కు చూస్తున్న తెలంగాణ ఉద్యమకారులు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలతో మళ్లీ పునరాలోచనలో పడుతున్నారు. తెలుగుదేశం మాజీలంతా ఏకమవుతున్నారు. తెలంగాణ ఏర్పాటు తరవాత టిడిపిలో ఉండి.. చెల్లాచెదురైన వారంతా మళ్లీ గళం విప్పుతున్నారు. తెలుగుదేశం అభిమానుల ఓట్లను పట్టుకునే వేటలో పిసిసి చీఫ్ రేవంత్ పడ్డారు. ఇలా మాజీలంతా కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించడంతో బిఆర్ఎస్ ఆందోళనకు గురవుతోంది. తెలుగుదేశం సానుభూతిపరుల ఓట్లను గంపగుత్తగా లాక్కోవడమే కాంగ్రెస్ లక్ష్యంగా ఉంది. చంద్రబాబు నాయుడు ఇప్పుడు కాంగ్రెస్ ద్వారా మళ్లీ పునరుజ్జీవం పొందేలా ప్లాన్ చేస్తున్నారన్న అనుమానాలు కలుగుతున్నాయి. మద్దతుగా రేవంత్ రెడ్డి మాట్లాడటం తెలంగాణ సమాజాన్ని, ఉద్యమకారులను అవమానించడమేనని బిఆర్ఎస్ శ్రేణుల నుంచి విమర్శలు వస్తున్నాయి. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడి హోదాలో ఆయన రాజకీయ ఎత్తుగడలు అంతా ఓటల వేటకోసమే అని వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలంగాణలో కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చేందుకు కాంగ్రెస్ హైకమాండ్ ఓవైపు, సీనియర్లు మరోవైపు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. రేవంత్ మరో రకంగా నరుక్కు వస్తున్నారు. టిడిపి శ్రేణులను ఏకం చేసి లబ్ది పొందాలన్న వ్యూహం అందులో దాగివుంది. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ గెలుపొందడం కోసం



టిడిపి శ్రేణుల మద్దతు పొందాలన్న వ్యూహం దాగివుంది. టీడీపీని రేవంత్ వీడినప్పటికీ చంద్రబాబు నాయుడుకే ఆయన వీర విధేయుడి అని ఎవరిని అడిగినా చెబుతారు. యాభై ఏళ్ల కాంగ్రెస్ పాలనలో కన్నా పద్నాలుగేళ్ల టీడీపీ ప్రభుత్వంలో తెలంగాణ సర్వనాశనం అయింది. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణలో ఆర్థిక విధ్వంసం కొనసాగింది. ప్రభుత్వ రంగ కంపెనీల మూత ఓవైపు, ఉద్యమకారులు, కవులు, కళాకారుల హత్యలు మరోవైపు. మూతపడిన కంపెనీల కార్మికలోకం అన్నమో రామచంద్రా అంటూ రోడ్డున పడ్డారు. రియల్ ఎస్టేట్ కోసం ఆల్విన్, ఆజంజాహి మిల్స్, హెచ్ఎంటీ, నిజాం షుగర్స్, ఐడీఎల్, ఐడీపీఎల్, నేతా స్పిన్నింగ్ మిల్స్, డీబీఆర్ మిల్స్ వంటి కంపెనీలు ఒక్కొక్కటిగా మూసేశాడు. చివరికి చార్మినార్ సిగరెట్, గోల్కొండ సిగరెట్ కూడా కనుమరుగు చేశాడు. సింగరేణి ఉద్యోగులను, ఆర్టీసీ ఉద్యోగులను డౌన్ సైజింగ్ పేరిట సంఖ్య కుదించాడు. సనత్ నగర్ పారిశ్రామిక వాడ,కాటెడాన్ పారిశ్రామిక వాడ, కొత్తూరు, జీడిమెట్ల, పటాన్ చెరు, చెంగిచెర్ల, బాలానగర్, ఉప్పల్ వంటి పారిశ్రామిక వాడలను స్మశాన వాటికలుగా దిగజార్చిన చరిత్ర చంద్రబాబది. కేవలం రియల్ ఎస్టేట్ కోసమే ఈ ఆర్థిక దురాగతాలకు పాల్పడి, ఇదంతా అభివృద్ధి ప్రణాళిక అని నమ్మబలికారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను, వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను కూడా చంద్రబాబు వదలలేదు. వ్యవసాయం దండగ అన్నారు. టూరిజం ముద్దన్నారు. చంద్రబాబు హయాంలోనే రైతుల ఆకలి చావులు, ఆత్మహత్యలు, కరువులు, వలసలు అధికమైనాయి. అధికారంలోకి రావాలంటే కెసిఆర్ వ్యతిరేకతతో పాటు..చంద్రబాబు అనుంగు శిష్యుల అంగబలం కావానలన్న ఆలోచనలో రేవంత్ దూకుడు మొదలు పెట్టారు. అందుకే రేవంత్ రెడ్డి చంద్రబాబు దిక్కు చూస్తున్నారు. ఈ క్రమంలోనే పాత టిడిపి నేతలంతా ఏకమవుతున్నారని గుర్తించాలి. ఇలా బిఆర్ఎస్ అసంతృప్తులకు కాంగ్రెస్ వేదిక కాబోతున్నది. ఒక్కొక్కరుగా కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఇప్పటికే తమ్మల చేరగా తాజాగా మైనంపల్లి కూడా పార్టీని వీడారు. ఆయినా బిఆర్ఎస్ చలించడం లేదు. మైనంపల్లి హన్మంతరావు కాంగ్రెస్‌లో చేరికతో హైదరాబాద్‌లో కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, మెదక్ నియోజకవర్గాలతో ఇంకా ఒకట్రెండు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. బీఆర్ఎస్‌కు చెందిన బిగ్ షాట్‌లు మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఆయన కుమారుడు మైనంపల్లి రోహిత్ నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఢిల్లీలోని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో వీరంతా కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. వీరందర్నీ లసాదరంగా కాంగ్రెస్ పెద్దలు పార్టీలోకి ఆహ్వానించారు. త్వరలోనే బీఆర్ఎస్‌లో టికెట్ రాని మరో ఇద్దరు సిట్టింగులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడానికి ముహూర్తం ఫిక్స్ చేసుకున్నట్లుగా తెలియవచ్చింది. అయితే.. ఈసారి చిరుమర్తికే కేసీఆర్ టికెట్ ఇవ్వడంతో తీవ్ర అసంతృప్తికి లోనైన వీరేశం కాంగ్రెస్ కండువా కప్పేసుకున్నారు. ఇక కంభం అనిల్ కుమార్ పక్కాగా గెలుస్తారని ఢిల్లీలోని హైకమాండ్‌కు వరుస నివేదికలు వెళ్లడంతో తిరిగి సొంత గూటికి తీసుకురావడానికి రంగంలోకి దిగిన రేవంత్ రెడ్డి.. పార్టీలోకి చేర్చడంలో కీలక పాత్ర పోషించారు. ఈ నేతలందరికీ దాదాపు టికెట్లు ఫిక్స్ అయినట్లుగా సమాచారం. మొత్తానికి చూస్తే.. తాజా చేరికలతో మూడు నుంచి నాలుగు నియోజకవర్గాల్లో కచ్చితంగా కాంగ్రెస్ జెండా ఎగురుతుందని పార్టీ పెద్దలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# తల్లీ కొడుకుల జాయింట్ అకౌంట్

### నగదు బదిలీకి జగన్ సర్కార్ మెలిక -ఎక్కడ ఉన్నా ఖాతా తెరిచేందుకు రాక

విశాఖపట్టణం,నవంబర్15 జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన పథకాల లబ్ధి పొందేందుకు ప్రభుత్వం సరికొత్త మెలిక పెట్టింది. తల్లితోపాటు విద్యార్థికి సంయుక్త బ్యాంకు ఖాతా ఉంటేనే నగదు జమ చేస్తామని ఉత్తర్వులు జారీ చేసింది. జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన పథకాల లబ్ధి పొందేందుకు ప్రభుత్వం సరికొత్త మెలిక పెట్టింది. తల్లితోపాటు విద్యార్థికి సంయుక్త బ్యాంకు ఖాతా ఉంటేనే నగదు జమ చేస్తామని ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 28న విద్యా దీవెన నాలుగో విడత నిధులు విడుదల చేయనుంది. ఈ క్రమంలో ఈనెల 24లోగా అందరూ ఉమ్మడి ఖాతాలు తెరవాలని ఆదేశించింది. దీంతో తల్లులు పనులు మానుకొని, విద్యార్థులు కళాశాలలకు సెలవు పెట్టి బ్యాంకులకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో చదువుకు ఆటంకం కలుగుతోందని వాపోతున్నారు. ఇన్నాళ్లు లేనిది ఇప్పుడిలా కొత్త నిర్ణయం వెలువరించడం కచ్చితంగా ఓట్ల రాజకీయమేనని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. లబ్ధిదారుల్లో పలువురికి ఓటు హక్కు ఉన్నందున వారిని ఆకట్టుకునే క్రమంలో తిప్పలు పెడుతోందని ఆరోపిస్తున్నారు.

కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన సునీల నగరంలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రస్తుతం సీఎస్ఈ ఆఖరి సంవత్సరం చదువుతోంది. ఆమెకు, తల్లికి సంయుక్త బ్యాంకు




ఖాతా లేదు. దీంతో సంయుక్త ఖాతా నిమిత్తం మంగళవారం ఉదయం విశాఖ నుంచి గుడివాడకు బయలుదేరి వెళ్లారు. వీరే కాదు.. ఇంకా ఎందరో ప్రస్తుతం ఇలా హడావుడి పడుతున్నారు. విశాఖ జిల్లాలో 27,781 మంది విద్యార్థులను జగనన్న విద్య, వసతి దీవెన పథకానికి అర్హులుగా తేల్చారు. వారిలో 27,310 మందికి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలున్నట్లు గుర్తించారు. ప్రస్తుతం అందరూ సంయుక్త ఖాతాలు తెరవాలి. 'సంయుక్త ఖాతాలు తెరవడంపై ఇప్పటికే బ్యాంకులకు ఆదేశాలు జారీ చేశాం. అన్ని చోట్ల ప్రక్రియ ప్రారంభమైంది. అన్ని బ్యాంకుల్లోనూ గడువులోగా మొత్తం ఖాతాలు తెరిచేలా కృషి చేస్తున్నాం' అని లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. విశాఖకు చెందిన అనేక మంది విద్యార్థులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో చదువుతున్నారు. వారంతా ఖాతాలు తెరిచేందుకు ఇక్కడకు రావాలి. జిల్లాలో ఏయూతోపాటు 14 ఇంజినీరింగ్, 12 డిగ్రీ కళాశాలలు, 10కి పైగా పాలిటెక్నిక్ కళాశాలలున్నాయి. ఆయా విద్యా సంస్థల్లో ఇతర ప్రాంతాలకు చెందిన వందలాది మంది విద్యనభ్యసిస్తున్నారు. వారు సొంతూళ్లకు వెళ్లక తప్పడం లేదు. మరోవైపు గడువు తక్కువ రోజులే ఉండటం, కొన్ని బ్యాంకుల్లో సిబ్బంది సైతం సరిగా సహకరించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలో లేదా దసరా సమయంలో ఈ నిర్ణయం చెప్పినా బాగుండేదని అభిప్రాయపడుతున్నారు. మరోవైపు గడువులోగా ఖాతాలు తెరవలేకపోతే లబ్ధి అందదేమోనని భయపడుతున్నారు. వచ్చే ఎన్నికల్లోపు ఒక విడత మాత్రమే లబ్ధి అందించే అవకాశముందని, దీని కోసం ప్రత్యేకంగా ఖాతా తెరవాలని చెప్పడం సరికాదని మండిపడుతున్నారు. మరో వైపు ఈ ఖాతాలకు డెబిట్ కార్డు, నెట్‌బ్యాంకింగ్ సదుపాయం ఉండదు. దీంతో నగదు ఉపసంహరించుకునే సమయంలోనూ బ్యాంకులకు వెళ్లాల్సి ఉంటుందని వాపోతున్నారు.

# మోదీ మూడు రోజుల పర్యటనతో శ్రేణుల్లో ఆనందం

### రాష్ట్రంలో 20 సీట్లలో విజయానికి పార్టీ ప్రణాళికలు

న్యూఢిల్లీ,నవంబర్15 స్వయంగా ప్రధాని మోదీ తెలంగాణ ప్రాంతంపై ఫోకస్ పెట్టారు. గతంలో ఎప్పుడూ లేనంతగా దృష్టి సారించారు. కనీస్ డబుల్ డిజిట్ దక్కలాని చూస్తున్నారు. అందుకే మోదీ ఇటీవల హైదరాబాద్ లో నిర్వహించిన బీసీల ఆత్మగౌరవ సభ, అణగారిన వర్గాల విశ్వరూప మహాసభకు చీఫ్ గెస్టుగా హాజరయ్యారు. మళ్లీ ఇప్పుడు ఈ నెల 25 నుంచి 27 వరకు మూడు రోజుల పాటు రాష్ట్రానికి రానున్న మోదీ.. ఈ నెల 25 న కరీంనగర్, 26 న నిర్మల్, 27 న హైదరాబాద్ లో రోడ్ షో కు అటెండ్ కానున్నారు. ఎన్నికల ప్రచారానికి ముగింపు సమయంలో మోదీ రాష్ట్ర టూర్ ఖరారు చేసుకోవడం బీజేపీకి కొంత సానుకూల పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని బీజేపీ వర్గాలు అంటున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తన ఆశలన్ని ఉత్తర తెలంగాణపైనే పెట్టుకుంది. హైదరాబాద్, రంగారెడ్డి, తర్వాత ఉత్తర తెలంగాణలోనే సాధ్యమైనన్ని ఎక్కువ సీట్లు గెలవాలనే పట్టుదలతో కమలం పార్టీ ఉంది. ఇందులో భాగంగానే ప్రధాని మోదీ ఈ నెల 25 నుంచి 27 వరకు మూడు రోజుల టూర్ కూడా ఈ ప్రాంతాల్లోనే ఖరారైంది. దక్షిణ తెలంగాణపై బీజేపీకి పెద్దగా ఆశలు లేవు. అందుకే గ్రేటర్ పరిధిలోని నియోజకవర్గాలతో పాటు ఉత్తర తెలంగాణలో కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల్లో సాధ్యమైనన్ని ఎక్కువ సీట్లు గెలుచుకొని రాష్ట్ర రాజకీయాల్లో తన పట్టును నిలుపుకునే ప్రయత్నాల్లో ఉంది. ఇటీవల జీహెచ్ఎంసీకి జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఏకంగా 48 మంది కార్పొరేటర్లను గెలుచుకోవడం.. ఆ పార్టీకి ఈ ఎన్నికల్లో సానుకూల అంశంగా మారనుంది. ఇదే సమయంలో బీజేపీ తెలంగాణలో నాలుగు ఎంపీ సీట్లను గెలుచుకుంది. అవి ఒకటి గ్రేటర్ పరిధిలో ఉండగా, మిగితా మూడు ఉత్తర తెలంగాణ జిల్లాల్లోనివి. అందుకే బీజేపీ ఈ ప్రాంతాలపైనే ఫోకస్ పెట్టింది. ఇక్కడే సాధ్యమైనన్ని ఎక్కువ సీట్లు గెలుచుకొని బీఆర్ఎస్,కాంగ్రెస్ లకు రాజకీయంగా సవాల్ విసరాలని భావిస్తున్నది.ముగ్గురు ఎంపీలు అక్కడి నుంచేబీజేపీకి ప్రస్తుతం నలుగురు ఎంపీలు ఉండగా అందులో కిషన్ రెడ్డి గ్రేటర్ పరిధిలోని సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి, ఇక కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, సోయం బాపూరావు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఈ నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ స్థానాలపైనే హైకమాండ్ ఫోకస్ పెట్టింది. ఇక్కడే బీజేపీ కనీసం 20 సీట్లను గెలుచుకొని రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పాలని భావిస్తున్నది. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య నువ్వా.. నేనా అనే రీతిలో పోరు కొనసాగుతుండడంతో ఒకవేళ హంగ్ కు ఏమాత్రం అవకాశం ఉన్నా..గెలవండి.. ప్రభుత్వ ఏర్పాటులో మనమే కీలకం అవుతామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్ర బీజేపీ నేతలతో అనడం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది.

# జమ్ము కశ్మీర్‌లో ఘోర ప్రమాదం.. 36 మంది మృతి

శ్రీనగర్: జమ్ము కశ్మీర్‌లో బుధవారం ఘోర ప్రమాదం సంభవించింది. దోడా ప్రాంతంలో అస్సార్ వద్ద ఓ బస్సు లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 36 మంది మృతి చెందగా..19 మందికి గాయాలైనట్లు సమాచారం.సహాయక చర్యలు ఇంకా కొనసాగుతుండగా.. మృతుల సంఖ్య మరింత పెరిగేలా కనిపిస్తోంది. క్షతగాత్రుల్ని కిష్తావర్, దోడా సీఎంసీ ప్రభుత్వ ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.బటోటే-కిష్తావర్ జాతీయ రహదారిపై బత్రుంగల్-



అస్సార్ వద్ద బస్సు అదుపు తప్పి 300 అడుగుల లోతున పడిపోయిందని, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని జమ్ము డివిజనల్ కమిషనర్ రమేష్ కుమార్ వెల్లడించారు.

**ప్రధాని దిగ్భ్రాంతి..**

దోడా ఘోర ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించిన ప్రధాని..

గాయపడ్డ వాళ్లు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మృతుల కుటుంబాలకు రూ.2లక్షల ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వాళ్లకు రూ.50 వేల పరిహారం ప్రకటించారు.




## 'ఎక్స్' సమాచారాన్ని నమ్మలేం.. జిమ్మీ వేల్స్ ఆసక్తికర వ్యాఖ్యలు

టెక్ కంపెనీల మధ్య నిత్యం పోటీ ఉంటుంది. వినియోగదారులకు అందించే సేవలతో పాటు ఇతర విషయాల్లో ఆ సంస్థల యజమానుల్లో ఆ పోటీ ఎక్కువగా కనిపిస్తోంది. తాజాగా వికీపీడియా సహవ్యవస్థాపకుడు జిమ్మీవేల్స్ ఎలాన్‌మస్క్ సారధ్యంలోని ఎక్స్‌ను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

చాట్‌జీపీటీ, బింగ్, బార్డ్ వంటి చాట్‌బాట్స్ ఆధారిత లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎం) వికీపిడియా డేటాను ఉపయోగిస్తున్నాయని, మస్క్ ఆధ్వర్యంలోని ఎక్స్ డేటాను కాదని జిమ్మీ వేల్స్ అన్నారు.పోర్చుగల్‌లోని లిస్బన్‌లో జరిగిన వెబ్ సమ్మిట్‌లో జిమ్మీ వేల్స్ మాట్లాడారు. ఎలాన్‌మస్క్, ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. సరైన సమాచారానికి ఎక్స్



నమ్మదగిన వేదిక కాదన్నారు. ట్విట్టర్‌కు (ఎక్స్) బదులు ఎల్ఎల్ఎంలు వికీపిడియా డేటాను వినియోగించడం పట్ల గర్వంగా ఉందన్నారు.

# అకౌంట్‌లో డబ్బు లేకపోయినా యూపీఐ పేమెంట్ చేయవచ్చు.. ప్రాసెస్ ఇదే..

భారతదేశంలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ సేవలు ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఇన్‌స్టంట్ పేమెంట్స్, కన్వీనియన్స్, సెక్యూర్ ఫీచర్లతో యూపీఐ ట్రాన్సాక్షన్లు పాపులర్ అయ్యాయి.

బ్యాంకు అకౌంట్లు, డెబిట్ కార్డుద్వారా మాత్రమే కాదు, ఇప్పుడు అనేక బ్యాంకుల రూపే క్రెడిట్ కార్డులు కూడా లింక్ చేసి యూపీఐ ట్రాన్సాక్షన్లు చేయవచ్చు. వినియోగదారులు ఎక్కడైనా మర్చెంట్ యూపీఐ క్యూఆర్(%ఖూ×ాు=%) కోడ్‌ని స్కాన్ చేసి యూపీఐ పేమెంట్ చేయవచ్చు. ఆఫ్‌లైన్ ట్రాన్సాక్షన్లు కూడా చేయవచ్చు. ఇందుకు మొబైల్ నంబర్‌ను బ్యాంక్ అకౌంట్‌కు లింక్ చేస్తే చాలు.

### కోడ్ స్కానింగ్ ద్వారా..

%ు=% కోడ్ స్కానింగ్ ద్వారా లేదా సింగిల్-క్లిక్ యాప్ ట్రాన్స్‌ఫర్ ద్వారా క్రెడిట్, డెబిట్ కార్డ్‌ల ద్వారా %ఖూ×% ట్రాన్సాక్షన్లు చేయవచ్చు. అయితే ఇప్పుడు బ్యాంకు అకౌంట్లో బ్యాలెన్స్ లేకపోయినా, యూపీఐ పేమెంట్ చేయవచ్చు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) ఇప్పుడు %ఖూ×% వినియోగదారులకు క్రెడిట్ లైన్ ఫెసిలిటీ అందించడానికి బ్యాంకులను అనుమతించింది. అంటే వినియోగదారులు ప్రీ శాంక్షన్డ్ క్రెడిట్ లైన్ నుంచి ఖర్చు చేయవచ్చు, తర్వాత బ్యాంకుకు తిరిగి చెల్లించవచ్చు.

### ఆర్బీఐ గైడ్ లైన్స్ ప్రకారం..

ఆర్‌బీఐ సెప్టెంబర్ 4న జారీ చేసిన నోటిఫికేషన్లో.. 'కస్టమర్లు ఇప్పుడు షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ అందించిన ప్రీ-శాంక్షన్డ్ క్రెడిట్ లైన్ ద్వారా పేమెంట్స్ చేయవచ్చు. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (%ఖూ×%) సిస్టమ్‌ని ఉపయోగించే ట్రాన్సాక్షన్లకు ఈ ఫెసిలిటీ అందుబాటులో ఉంటుంది. ఈ ఫీచర్‌ను ఉపయోగించడానికి, స్పెసిఫిక్ లిమిట్‌తో క్రెడిట్ లైన్‌ను సెటప్ చేయడానికి కస్టమర్లు బ్యాంకుకు తమ సమ్మతిని ముందుగానే అందించాలి.' అని స్పష్టం చేసింది. ఎలాఉపయోగించాలి?వినియోగదారులు గూగుల్ పే, పేటీఎం, మొబిక్విక్ వంటి పాపులర్ అప్లికేషన్‌లతో పాటు మొబైల్ బ్యాంకింగ్ యూపీఐ అప్లికేషన్‌ల ద్వారా ఈ క్రెడిట్ లైన్ సౌకర్యాన్ని




ఉపయోగించుకోవచ్చు. స్పెసిఫిక్ లిమిట్‌తో క్రెడిట్ లైన్‌ను ఏర్పాటు చేయడానికి బ్యాంకులు కస్టమర్ల నుంచి అంగీకారం పొందాలి. ఆమోదం లభించిన తర్వాత, కస్టమర్ ప్రీ-శాంక్షన్డ్ మొత్తాన్ని %ఖూ×% యాప్ ద్వారా ఖర్చు చేయవచ్చు. గడువు తేదీలోపు బకాయిలను క్లియర్ చేయవచ్చు. కొన్ని బ్యాంకులు క్రెడిట్ లైన్‌లో ఉపయోగించిన మొత్తంపై వడ్డీని వసూలు చేస్తాయి, అయితే కొన్ని క్రెడిట్-ఫ్రీ పీరియడ్‌ను అందిస్తాయి. అంటే గడువులోగా తిరిగి చెల్లిస్తే, యూజ్ చేసిన లిమిట్‌పై ఎలాంటి వడ్డీ ఉండదు.

బ్యాంక్ క్రెడిట్ లైన్ ఆఫర్లు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ వంటి ప్రముఖ బ్యాంకులు ఇప్పటికే తమ క్రెడిట్ లైన్లను ప్రవేశపెట్టాయి. హెచ్‌డీఎఫ్‌సీ యూపీఐ నౌ పే లేటర్, ఐసీఐసీఐ పేలేటర్ పేరిట అందుబాటులో ఉన్నాయి. సర్వీస్‌ను యాక్టివేట్ చేయడానికి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నామమాత్రపు రుసుము రూ.149 వసూలు చేస్తుంది. అయితే ఐసీఐసీఐ బ్యాంక్ ఛార్జీలు లేకుండా యాక్టివేషన్‌ను అందిస్తోంది. కానీ వినియోగదారు సెట్ క్రెడిట్ లిమిటమించి ఉంటే సేవా ఛార్జీని విధిస్తుంది. బ్యాంక్ నిర్దేశించిన లిమిట్ కంటే ఎక్కువ డబ్బును ఉపయోగిస్తే సర్వీస్ ఛార్జీ ఉంటుంది. రెండు బ్యాంకులు అర్హత ప్రమాణాలతో రూ.50,000 క్రెడిట్ లిమిట్‌ను ఆఫర్ చేస్తున్నాయి.

# భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

## 742 పాయింట్లకుపైగా పెరిగిన సెన్సెక్స్..!



దేశీయ బెంచ్ మార్క్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాల నేపథ్యంలో బుధవారం ఉదయం సూచీలు లాభాల్లో మొదలవగా..
పొద్దంతా అదే ఊపును కొనసాగించాయి.
దేశీయ బెంచ్ మార్క్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాల నేపథ్యంలో బుధవారం ఉదయం సూచీలు లాభాల్లో మొదలవగా.. పొద్దంతా అదే ఊపును కొనసాగించాయి. ఇవాళ ఉదయం సెన్సెక్స్ 65,461.54 వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 65,747.65 పాయింట్ల గరిష్ఠానికి చేరింది. చివరకు 742.06 పాయింట్లు లాభపడి.. 65,675.93 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 231.90 పాయింట్లు ఎగిసి.. 19,675.45 వద్ద ముగిసింది.దాదాపు 2073 షేర్లు పురోగమించగా.. 1,223 షేర్లు క్షీణించాయి. 98 షేర్లు మారలేదు. నిఫ్టీలో ఐషర్ మోటార్స్, టెక్ మహీంద్రా, హిందాల్కో ఇండస్ట్రీస్, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి.
బజాజ్ ఫైనాన్స్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఇండస్ఇండ్ బ్యాంక్ నష్టపోయాయి. క్యాపిటల్ గూడ్స్, ఆటో, మెటల్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ,
ఆయిల్ అండ్ గ్యాస్, రియల్టీ 1-3 శాతం వృద్ధితో అన్ని రంగాల సూచీలు లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కోశాతం శాతం చొప్పున పెరిగాయి.

# ఆఖరి నిమిషంలో వాంఖడే పిచ్‌ను మార్చేశారు..!

## బీసీసీఐ పై సంచలన ఆరోపణ.. స్పందించిన పాట్ కమిన్స్

వాంఖడే మైదానంలో సెమీ ఫైనల్ మ్యాచ్‌కు ఉపయోగించిన పిచ్ పై వివాదం చెలరేగుతోంది. భారత్, న్యూజిలాండ్ జట్లు వాంఖడే వేదికగా మొదటి సెమీ ఫైనల్ మ్యాచ్‌లో తలపడ్డాయి.అయితే.. ఈ మ్యాచ్ ఆరంభానికి కొన్ని గంటల ముందు ఓ ఆంగ్ల పత్రిక భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) పై సంచలన ఆరోపణలు చేసింది. సెమీ ఫైనల్ కోసం ముందుగా అనుకున్న పిచ్‌ను కాకుండా మరో పిచ్‌ను సిద్ధం చేసినట్లు డైలీమెయిల్ తెలిపింది.సెమీ ఫైనల్ మ్యాచ్‌కు కొత్త పిచ్‌ను ఉపయోగించాలని మొదట అనుకున్నారని, అయితే.. ఈ మెగా టోర్నీలో రెండు మ్యాచులు ఆడిన పిచ్‌పైనే మ్యాచ్‌ను నిర్వహించడానికి బీసీసీఐ ఏర్పాట్లు చేసినట్లు పేర్కొంది. గత రెండు మ్యాచుల్లో ఈ పిచ్ పై స్పిన్నర్లు రాణించడంతోనే ఆతిథ్య జట్టుకు అనుకూలంగా ఉండేందుకు ఇలా చేసిందని ఆరోపించింది. పిచ్‌ను మార్చాలని అనుకున్నప్పుడు



అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని అయితే బీసీసీఐ మాత్రం ఆ పని చేయలేదని తెలిపింది.
ఆ సెంటిమెంట్ వర్కవుట్ అవుతుందా..? 2011లో అలా.. 2015, 2019లో ఇలా.. ఇప్పుడేమో..?పిచ్ వివాదంపై ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్..అతిథ్య జట్టుకు అనుకూల పిచ్‌లను రూపొందించుకుందని బీసీసీఐ పై ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో పిచ్ వివాదం పై ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ స్పందించాడు. ఐసీసీ పై తమకు నమ్మకం ఉందని చెప్పాడు. ఈ మెగాటోర్నీలో ఇప్పటి వరకు తాము ఎలాంటి సమస్యను ఎదుర్కొన లేదని చెప్పాడు. ఆ వార్తలను తాను చూశానని అన్నాడు. ఐసీసీలో ఒక స్వతంత్ర పిచ్ క్యూరేటర్ ఉంటారని, అతడు రెండు జట్లకు న్యాయం జరిగేలా చూసుకుంటారని ఖచ్చితంగా తాను అనుకుంటున్నట్లు చెప్పాడు.కాగా.. రెండో సెమీ ఫైనల్‌లో దక్షిణాఫ్రికాతో ఆస్ట్రేలియా తలపడనుంది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో గురువారం ఈ మ్యాచ్ జరగనుంది.



# న్యూజిలాండ్‌తో సెమీస్..

## టీమిండియాకు భారీ షాక్!

## శుబ్‌మన్ గిల్ రిటైర్డ్ హర్ట్

వన్డే వరల్డ్‌కప్-2023లో న్యూజిలాండ్‌తో జరుగుతున్న సెమీఫైనల్లో టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. ఈ మ్యాచ్‌లో అద్భుతంగా ఆడుతున్న యువ ఓపెనర్ శుబ్‌మన్ గిల్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు.

గిల్‌కు తొడ కండరాలు పట్టేయడంతో రిటైర్డ్ హర్ట్‌గా మైదాన్ని వీడాడు. టీమిండియా ఇన్నింగ్స్ 23 ఓవర్‌లో గిల్ తీవ్రమైన తొడ కండరాల నొప్పితో బాధపడ్డాడు.
పరుగు తీయడానికి చాలా ఇబ్బంది పడిన గిల్.. ఒక్కసారిగా మైదానంలో కింద పడిపోయాడు. వెంటనే ఫిజియో వచ్చి చికిత్స అందించినప్పటికీ నొప్పి తగ్గకపోవడంతో గిల్ మైదానాన్ని వీడాడు. ఫీల్డ్‌ను విడిచిపెట్టేటప్పటికీ గిల్.. 65 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో 79 పరుగులు చేశాడు. గిల్ స్ధానంలో శ్రేయస్ అయ్యర్ క్రీజులోకి వచ్చాడు.

## వరల్డ్‌కప్ ప్రైజ్ మనీ ఎంతో తెలుసా.? విన్నర్ ఏకంగా జాక్‌పాట్ కొట్టేసినట్టే.!

వన్డే ప్రపంచకప్ 2023 తుది దశకు చేరుకుంది. కేవలం మూడు మ్యాచ్‌ల్లో ఈసారి టైటిల్ విజేత ఎవరన్నది తేలిపోతుంది. నవంబర్ 15న ఇండియా, న్యూజిలాండ్ మధ్య మొదటి సెమీఫైనల్ జరగ్గా..

నవంబర్ 16న ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఇదిలా ఉంటే.. ఈసారి వన్డే వరల్డ్‌కప్ విజేతగా నిలవనున్న జట్టు ఏకంగా జాక్‌పాట్ కొట్టనుంది.

వన్డే వరల్డ్‌కప్ ఫైనల్ మ్యాచ్ నవంబర్ 19న జరగనుంది. ఈ ప్రపంచకప్‌కు ఐసీసీ మొత్తంగా సుమారు రూ. 83 కోట్లు కేటాయించింది. ఫైనల్‌లో గెలిచిన టీం సుమారు రూ. 33 కోట్ల జాక్‌పాట్ అందుకోనుంది. రన్నరప్‌కి రూ. 16 కోట్లు, సెమీఫైనల్‌లో ఓడిన జట్లకు రూ. 6 కోట్ల చొప్పున దక్కనుంది.




ఇక సెమీఫైనల్‌కు అర్హత సాధించలేకపోయిన మిగిలిన 6 జట్లకు రూ. 84 లక్షలు అందుతాయి. అలాగే గ్రూప్ దశలో ప్రతి విజయానికి రూ. 33 లక్షలు లభిస్తాయి.ఈ లెక్కన టీమిండియా లీగ్ దశలో 9 మ్యాచ్‌లలోనూ గెలవగా.. ఇప్పటికే రూ. 2.97 కోట్లు అందుకుంది.
అలాగే సెమీస్‌కు చేరడంతో మరో రూ. 6 కోట్లు లభించింది.ఒకవేళ టీమిండియా మొదటి సెమీఫైనల్‌లో గెలిచి.. ఫైనల్‌కు వెళ్తే.. రూ. 33 కోట్ల జాక్‌పాట్ దక్కనుంది.

# సంక్రాంతిబరిలో పలు సినిమాలు

రెడీ అవుతున్న నా సామిరంగా

సంక్రాంతికి సినిమాల తాకిడి ఎక్కువ కావడంతో అసలు కొన్ని సినిమాలు నిజంగానే ఆ సమయానికి విడుదల అవుతాయా లేదా అనే అనుమానాలు ఎక్కువగానే వస్తున్నాయి. ఇక కొన్ని సినిమాల షూటింగ్స్ అయితే ఇంకా పూర్తి కాలేదు. ఆ పనులు కూడా సంక్రాంతి లోపు ఫినిష్ అవుతాయా లేదా అనే క్లారిటీ కూడా లేదు. సంక్రాంతి సీజన్ ను వదులు కోవడానికి మేకర్స్ వెనుకడుగు వేయడం లేదు. సంక్రాంతి సినిమాలలో ముందుగా షూటింగ్ ఫినిష్ చేసుకున్న సినిమాలలో సైంధవ్, ఈగల్, హనుమాన్ ఉన్నాయి.

ఈ మూడు సినిమాలు అసలు పోటీ నుంచి తప్పుకోవడానికి ఏ మాత్రం ఇష్ట పడడం లేదు. ఇక గుంటూరు కారం, ఫ్యామిలీ స్టార్ సినిమాలు షూటింగ్ బ్యాలెన్ ఎక్కువగానే ఉంది. గుంటూరు కారం అయితే డిసెంబర్ సెకండ్ వీక్ నాటికి షూటింగ్ పూర్తి చేసుకునే విధంగా త్రివిక్రమ్ ప్లాన్ చేస్తున్నాడు. ఇక వేగంగా షూటింగ్ ఫినిష్ చేసుకుంటున్న సినిమాలలో నాగార్జున నా సామి రంగ మొదటి స్థానంలో ఉందని చెప్పవచ్చు. ఈ సినిమా సంక్రాంతిని టార్గెట్ గా పెట్టుకొని రిలీజ్ అవుతోంది. నాగార్జున సంక్రాంతి టైమ్ లో సోగ్గాడే చిన్న నాయన, బంగార్రాజు లాంటి సక్సెస్ లను అందుకున్నాడు. బిన్నీ దర్శకత్వంలో రూపొందుతున్న నా సామి రంగ పూర్తిగా మాస్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా రానుంది.






# సుమంత్ చిత్రం మహేంద్రగరి వారాహి

రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కుతోన్న ప్రొడక్షన్ నెంబర్ 2 చిత్రానికి టైటిల్ ఖరారు చేశారు. రాజశ్యామలా అమ్మవారి నిత్య ఉపాసకులు, విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి సమక్షంలో ఈ చిత్రానికి 'మహేంద్రగిరి వారాహి'అనే టైటిల్‌ని ఫిక్స్ చేశారు. ఈ మేరకు చిత్ర బృందం విశాఖ శారదాపీఠాన్ని సందర్శించింది. హీరో సుమంత్ , హీరోయిన్ [illegible] దర్శకుడు జాగర్లపూడి సంతోష్.. నిర్మాతలు కాలిపు మధు, ఎం సుబ్బారెడ్డి తదితరులు రాజశ్యామల అమ్మవారి ఆలయంలో [illegible] పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములను కలిశారు. రాజశ్యామల అమ్మవారితో వారాహి అమ[illegible] అనుబంధం గురించి చిత్ర బృందం స్వాత్మానందేంద్ర స్వామిని అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా దర్శకుడు జాగర్ల[illegible] మాట్లాడుతూ.. మహేంద్రగిరిలో కొలువుదీరిన వారాహి అమ్మవారి ఆలయం చుట్టూ తిరిగే కథాంశాన్ని ఆధారంగా [illegible] సినిమాను రూపొందిస్తున్నాం. మహేంద్రగిరి వారాహి చిత్రానికి స్వరూపానందేంద్ర స్వామి ఆశీస్సులు తీసుకోవడానికి చిత్ర[illegible] వచ్చాం. రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిత్ర నిర్మాణం జరుగుతోంది..

## వెబ్ సీరీస్ ధూతలో నాగచైతన్య ప్రమోషన్ కార్యక్రమాలతో బిజీ

అక్కినేని నాగేశ్వరరావు మనవడిగా.. నాగార్జున కొడుకుగా నట వారసత్వాన్ని సక్సెస్‌ఫుల్‌గా కొనసాగిస్తున్నాడు నాగచైతన్య. సినిమా సినిమాకు కొత్తదనంతో కూడిన కథలను ఎంచుకుంటూ యాక్టర్‌గా తనను తాను మరింత నిరూపించుకునేందుకు ఎప్పుడూ సిద్దంగా ఉండే హీరోల్లో టాప్‌లో ఉంటాడు చైతూ. ప్రస్తుతం నాగచైతన్య చందూమొండేటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాతో బిజీగా ఉన్నాడు. తాజాగా నాగచైతన్య నుంచి రెండు అప్‌డేట్స్ ఇప్పుడు అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాయి. అవేంటంటే విక్రమ్ కే కుమార్ దర్శకత్వంలో నటించిన వెబ్ ప్రాజెక్టు ధూత. ఈ మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ధూత తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో అమెజాన్ ప్రైమ్‌లో డిసెంబర్ 1న స్ట్రీమింగ్ కానుంది.




ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీ అయిపోయాడు చైతూ. ప్రమోషన్స్‌లో భాగంగా నాగచైతన్య ముంబైలో ల్యాండ్ అయ్యాడు. ఇవాళ ముంబైలో జరుగబోయే ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ సెమ్మీ ÷నైల్ మ్యాచ్‌లో సందడి చేయనున్నాడు చైతూ. స్టార్ స్పోర్ట్స్ తెలుగులో కలుద్దాం.. అంటూ ఓ వీడియోను షేర్ చేశాడు నాగచైతన్య . ముంబై ఎయిర్‌పోర్టులో నుంచి వస్తున్న విజువల్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. హార్రర్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కిన ఈ ప్రాజెక్ట్‌లో పార్వతి తిరువొత్తు, ప్రియా భవానీ శంకర్ ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు. ఫిషర్‌మెన్ స్టోరీ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఔఅ23ని పాపులర్ బ్యానర్ గీతాఆర్ట్స్‌పై తెరకెక్కిస్తోంది.

## బాలీవుడ్‌లో మరో మల్టీస్టారర్ కరణ్,రణ్‌వీర్, షారూఖ్‌లతో మూవీ

బాలీవుడ్‌లో మరో ఆసక్తికరమైన కాంబినేషన్ తెరపైకి రానుంది. ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాను షేక్ చేస్తున్నది. అదీ కూడా 13 ఏండ్ల తర్వాత ఈ కలయిక జరగనుండడంతో అందరి దృష్టి ఇప్పుడు ఈ ప్రాజెక్టుపై పడింది. ఇంతకు విషయానికి వస్తే బాలీవుడ్ టాప్ డైరెక్టర్ కరణ్ జోహార్ షారుఖ్‌ఖాన్, రణవీర్ సింగ్ కాంబినేషన్‌లో ఓ హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ రూపొందనున్నట్లు,త్వరలో సెట్స్ పైకి వెళ్లనున్నట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. 1995లో దిల్‌వాలే దుల్హానియా లే జాయేంగే వంటి ఆల్‌టైమ్ హిట్ సినిమాతో ప్రారంభమైన కరణ్, షారుఖ్ కాంబినేషన్ 2010లో వచ్చిన మై నేమ్ ఇస్ ఖాన్ వరకు నిర్మాతలుగా, గెస్ట్ అప్పియరెన్స్, ప్రత్యేక పాత్రలు, కెమియోలు ఇలా మొత్తంగా 22 సినిమాలకు కలిసి పని చేశారు. అయితే వీటిలో అన్నీ ఫ్యామిలీ చిత్రాలు కావడమే కాక విజయాల శాతం కూడా ఎక్కువే. ఇటీవలే రణ్‌వీర్ సింగ్ అలియా భట్‌లతో రాఖీ ఔర్ రాణి కా ప్రేమ్ కహానీ సినిమాతో హిట్ కొట్టిన కరణ్ ఇప్పుడు ఈ చిత్రంపై దృష్టి పెట్టినట్లు సమాచారం.

అయితే తాజాగా వినిపిస్తున్న వార్తల ప్రకారం కరణ్ జోహార్ , షారుఖ్ ఖాన్ కాంబినేషన్‌లో ఈ చిత్రం వారి గత చిత్రాలకు భిన్నంగా ఔట్ అండ్ ఔట్ యాక్షన్‌తో మునుపెన్నడు సిల్వర్ స్క్రీన్‌పై రాని విధంగా తీయనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ సంవత్సరం పఠాన్, జవాన్ వంటి యాక్షన్ సినిమాలతో మంచి ఊపు మీదున్న షారుఖ్‌తో మరోసారి అలాంటి తరహా చిత్రమే తీయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇదిలాఉండగా ఇప్పటివరకు 10 సినిమాలకు పైగా దర్శకత్వం వహించిన కరణ్ జోహార్ అందులో యాక్షన్ జానర్‌లో ఒక సినిమా కూడా చేయకపోవడం విశేషం. ఈ క్రమంలో ప్రస్తుతం అంతటా యాక్షన్ చిత్రాల ట్రెండ్ నడుస్తుండడంతో కరణ్ కూడా ఆ వైపు టర్న్ తీసుకోని తనకు అచ్చొచ్చిన షారుఖ్ ఖాన్‌తో ఫుల్ లెంగ్త్ హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ సినిమాను తెరమీదకు తీసుకు వస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో ఓ ప్రధాన పాత్రలో మరో బాలీవుడ్ స్టార్ రణవీర్ సింగ్ నటించనున్నట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి.











## యానిమల్ ప్రమోషన్‌లో రణ్‌బీర్

### బాలయ్యతో అన్‌స్టాపబుల్ ఎపిసోడ్

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌బీర్‌కపూర్ ప్రస్తుతం యానిమల్ సినిమాతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్ ఫేం సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో హిందీతోపాటు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో డిసెంబర్ 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. తాజాగా రణ్‌బీర్‌కపూర్, రష్మిక మందన్నా, సందీప్ రెడ్డి టీం అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే షోలో సందడి చేసింది. బాలకృష్ణతో హీరోహీరోయిన్లు ఇద్దరూ కలిసి డ్యాన్స్ కూడా చేశారు. రణ్‌బీర్ కపూర్ ఎంట్రీలోనే ఫ్లూటు జింక ముందు ఊదు, సింహం ముందు కాదు.. డైలాగ్ చెప్పగా సెట్స్ అంతా ప్రశంసలతో ముంచెత్తిందని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు రణ్‌బీర్‌కపూర్ తాత రాజ్‌కపూర్, తన తండ్రి ఎన్టీఆర్ గతంలో ఎలాంటి అనుబంధం కొనసాగించేవారో కూడా చెప్పాడట బాలకృష్ణ. ఈ స్పెషల్ ఎపిసోడ్ ఎప్పుడనే దానిపై ఆహా త్వరలోనే క్లారిటీ ఇవ్వనుంది. ఆహాలో స్ట్రీమింగ్ కాబోయే ఈ స్పెషల్ ఎపిసోడ్‌ను చాలా వినోదాత్మకంగా డిజైన్ చేసినట్టు ఇప్పటివరకు నెట్టింట వైరల్ అవుతున్న స్టిల్స్ చెబుతున్నాయి. యానిమల్ చిత్రంలో బాబీ డియోల్, అనిల్ కపూర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పవర్ ఫుల్ గ్యాంగ్‌స్టర్ డ్రామా, బలమైన ఫ్యామిలీ ఎమోషన్స్‌తో సూపర్ థ్రిల్ అందించేలా యానిమల్ ఉండబోతుందని ఇప్పటివరకు విడుదల చేసిన రషెస్ చెబుతున్నాయి. యానిమల్ చిత్రాన్ని భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా, కృషన్ కుమార్,

ఝరద్ ఖేతని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన నాన్న నువ్ నా ప్రాణం (ఔజీనినిజీఔబీలఔజీజీఖసజీనిజీప) లిరికల్ సాంగ్‌తోపాటు మిగిలిన రెండు పాటలకు మంచి స్పందన వస్తోంది. తండ్రీకొడుకులైన అనిల్ కపూర్–రణ్‌బీర్ కపూర్ మధ్య వచ్చే సన్నివేశాలతోఎమోషనల్ టచ్‌తో సాగుతున్న ఈ పాట అందరినీ భావోద్వేగానికి గురి చేస్తుందని విజువల్స్ చెబుతున్నాయి.